

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 21 అక్టోబర్ 2024 12 పేజీలు


# రైతుకు "భరోసా" లేదయే...

- కాంగ్రెస్ ప్రభుత్వంలో రాని రైతు భరోసా...
- సన్న,చిన్నకారు రైతులకు ఇబ్బందులు..
- నివేదికల పేరిట కాలయాపన
- రైతుకు భరోసా వచ్చేది ఎప్పుడో..??






2లో

సూర్య కరీంనగర్ ప్రతినిధి

రైతులకు ప్రభుత్వం నుండి వచ్చే పెట్టుబడి సాయం... రైతు భరోసా నూతన ప్రభుత్వంలో ఇంత వరకు రాకపోవడంతో రైతులు ఒకింత నిస్పృహ, నిరాశకు లోనవుతున్నారు. గత ప్రభుత్వం పంట పెట్టుబడికి రైతు బంధు క్రింద రబీ, ఖరీఫ్ సీజన్లో ఎకరానికి 5,000 రూపాయలను సహాయం చేసింది. డిసెంబర్ 2023లో ఏర్పాటు అయిన నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని రైతు భరోసా పేరుతో నూతనంగా ప్రారంభించి ఎకరానికి 7,500 చొప్పున ఇస్తానని ఎన్నికల హామీలో ప్రకటించింది. కానీ ఇప్పటి వరకు రైతు భరోసా ప్రారంభం కాలేదు. గత ప్రభుత్వం రైతు బంధు పేరిట గుట్టలు, వెంచర్లు, బీడు భూములు, వ్యవసాయం సాగు చేయని భూములకు కూడా డబ్బులను ఇచ్చిందని... నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా రైతు బంధు ఇవ్వడం జరిగిందని ఆరోపించింది. తద్వారా నూతన విధివిధానాలను రూపొందించడానికి కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశారు.

### ప్రజలు వైద్య సేవలు

## సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### - అర్బన్ పిహెచ్‌సీల ఆకస్మిక తనిఖీ

సూర్య రాజన్న సిరిసిల్ల.

జిల్లా ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్, సుందరయ్య నగర్ లోని అర్బన్ పిహెచ్సి లను కలెక్టర్ ఆదివారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ

(మిగతా 2లో)



## అన్నను హత్య చేసిన తమ్ముడు

సూర్య మల్లాపూర్

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం ఓబులాపూర్ గ్రామంలో ఆస్తి తగాదాలతో తమ్ముడు అన్న తల నరికి హత్య చేసిన ఘటన కలకలం రేపింది. స్థానికులు కథనం ప్రకారం ఓబులపూర్ గ్రామనికి చెందిన పల్లపు నర్సయ్య గంగు దంపతులకు ఏడుగురు కొడుకులు వీరిలో సాయిలు, చందు (చంద్రయ్య)లకు ఇంటి వద్ద గల ప్రహారి గోడ భూమి కోసం గత కొద్ది రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. గ్రామ పెద్దల సమక్షంలో కూడా సమస్య పై చర్చించడం జరిగింది. కాని అన్న మీద కక్ష పెంచుకున్న చందు ఆదివారం ఓబులాపూర్ గోదావరి ఒడ్డున వున్న సాయిలును ఆదును చూసి కత్తితో నరికి హత్య చేసాడు. సంఘటన స్థలాన్ని డిఎస్పి ఉమా మహేశ్వర్ రావు, సిఐ నిరంజన్ రెడ్డి, మల్లాపూర్ ఎస్ఐ కిరణ్ కుమార్‌లు చేరుకుని పరిశీలించారు. పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. ఘటన స్థలంలో తల పూర్తిగా తెగి మొండెం విడిపోయింది దీంతో అతి కిరాతకంగా హత్య చేయడంలో మరికొందరి పాత్ర వుందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మృతుడి భార్య నవ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.





# రైతుకు "భరోసా"లేదయే...

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

దీనిలో భాగంగా గ్రామాల్లో రైతుల సమావేశం నిర్వహించి రైతు భరోసాకు సంబంధించిన సలహా సూచనలను తీసుకున్నారు. ఇలా సేకరించిన సమాచారాన్ని బట్టి విధివిధానాలను రూపొందించి దసరా పండుగ రోజు రైతు భరోసా కార్యక్రమం ప్రారంభిస్తారని రైతులు వేచి చూశారు. కానీ ఇప్పటివరకు రైతు భరోసా ప్రారంభం కాలేదు.ఇటీవల వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ కేబినెట్ సబ్ కమిటీ నివేదిక ఇంకా రాలేదని వచ్చాక విధివిధాన రూపొందించిన తర్వాత రాబోయే పంట కాలం నుంచి రైతు ఖాతాల్లో రైతు భరోసా పంట సాయం అందిస్తామన్నారు.దీనితో రైతుల ఒకింత



నిరాశ నిస్పృహకు లోనైనారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన రైతు బంధువు కొనసాగించకుండా రైతు భరోసా పేరిట రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వ్యవసాయమే జీవనాధారమైన రైతులకు ప్రభుత్వం భరోసాగా ఉండాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం త్వరగా రైతు భరోసా విధి విధానాలు రూపొందించి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని రైతులు కోరుతున్నారు.

**రైతు భరోసా త్వరగా ఇవ్వాలి**

**- చల్ల మహేందర్... రైతు**



ప్రభుత్వం రైతు భరోసా త్వరగా ఇవ్వాలి.ఇప్పటికే రెండు పంటలు పెట్టుబడి సాయం కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేదు. నివేదికలు అంటూ కాలయాపన చేయకుండా త్వరగా పెట్టుబడి సాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.




## హెల్త్ కార్డుల మంజూరీకి కృషి

**- ప్రైవేటు ఉపాధ్యాయులకు 2 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పిస్తా**

**- అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**

రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీభారీ మెజారిటీతో గెలిపించాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి కోరారు.ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో సుమంగళి గార్డెన్ లో ప్రైవేటు డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న లెక్చలర్లు ప్రధానోపాధ్యాయులు పట్టభద్రులతో ఆత్మీయ సమ్మేళనం జరిగింది.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేస్తున్న సిబ్బందికి హెల్త్ కార్డుల మంజూరు కోసం ప్రభుత్వంతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరి స్తానని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ స్కూల్, గురుకులాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 010 జీవో ప్రకారం కనీస వేతనాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు.ప్రైవేట్ టీచర్లకు 2 లక్షల ఉచిత బీమా సౌకర్యం కల్పిస్తానని అన్నారు.

## నాగేంద్ర స్వామి ఆలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు

**సూర్య, హుజురాబాద్**

భక్తుల కొంగుబంగారంగా భావించే హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలోని నవగ్రహ సహిత శ్రీ నాగేంద్ర స్వామి దేవాలయంలో కరీంనగర్, అమరావతికి చెందిన ఐఏఎస్ మిత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తపల్లి నాగేంద్ర స్వామి దేవాలయం మహిమల (విశిష్టత) గురించి తెలుసుకున్న ఇద్దరు ఐఏఎస్ అధికారులు ఆలయాన్ని సందర్శిం చగా ఆలయ ప్రధాన పూజారి పందిళ్ళ భాస్కర్ శర్మ వారికి ప్రత్యేక పూర్ణకుంభంతో స్వాగతం పలికి నవగ్రహ పూజలు, దోష నివారణ పూజలు, పుట్ట పూజ, నవరసాభిషేకము, కుంకుమ పూజలు తదితర ప్రత్యేక పూజలు వారిచే చేయించారు. ఆలయ ప్రత్యేకతను తెలుసుకొని తామే వచ్చినట్లు ఈ సందర్భంగా ఐఏఎస్ లు వివరించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ఆలయ సమీపంలో కళ్యాణ మండపం కావాలని వారిని కోరగా సంబంధిత మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో ఎస్టిమేషన్ వేసి ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. సుమారు గంటపాటు ఐఏఎస్ లు ఆలయం వద్ద గడిపి ప్రత్యేక పూజలు చేయడంతో పలువురు ఆసక్తిగా వారిని తిలకించారు. వారి వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు ఉన్నారు.



## రైతుభరోసా లేదని కాంగ్రెస్ చావుకబురు చల్లగా చెప్పింది

**- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు: తాళ్లపల్లి శేఖర్ గౌడ్**

**సూర్య - మానకొండూర్ :**



రైతులకు ఇన్ని రోజులు ఊరించి.. వానకాలం పంటకు రైతుభరోసా లేదని కాంగ్రెస్ ప్రభుత్వం చావు కబురు చల్లగా చెప్పిందని ఇప్పటికైనా రైతు భరోసా ను వెంటనే రైతులకు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మానకొండూరు పల్లె మీద వరంగల్ - కరీంనగర్ జాతీయ రహదారి పైన రాస్తారోకో ధర్నా చేపట్టారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. దీంతో రోడ్ కి ఇరువైపులా ట్రాఫిక్ నిలిచిపోయింది సమాచారం తెలుసుకున్న స్థానిక పోస్టులు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళను విరమింపచేశారు. అనంతరం శేఖర్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతుబంధు కింద ప్రతి సీజన్‌కు ఎకరాకు 5 వేల చొప్పున ఏటా 10 వేలు పెట్టుబడి సాయం అందించామన్నారు.కాంగ్రెస్ పార్టీ రైతులను నట్టేట ముంచుతుందని ఇప్పటివరకు రైతు భరోసా ఇవ్వక రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని ఆయన ఆరోపించారు. వ్యవసాయానికి పెట్టుబడిగా ఇచ్చే రైతుబంధు కనీసం వరులు కోసే సమయం వచ్చినప్పటికీ ఇంకా కూడా రైతుబంధు ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే రైతులకు రైతు భరోసా చెల్లించకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎడ్ల సతీష్ ,పిట్టల మధు, శాతరాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, నర్సయ్య, రవి,గడ్డం సంపత్,తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- రోడ్డెక్కిన బిఆర్ఎస్ నేతలు**

**సూర్య, హుజురాబాద్**



ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన వాగ్దానాన్ని మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ ఆదివారం బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో రైతులు రోడ్డెక్కి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గులాబీ నేతలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు రైతు భరోసా ఇస్తామని చెప్పి ఓట్లు పొందిన తర్వాత రైతుబంధు కూడా వేయడం మరిచిపోయిందని అన్నారు. కేవలం అధికారంలోకి రావడం కోసం అమలు కానీ వాగ్దానాలు చేసి ప్రజలను, రైతులను మోసం చేసిందని అన్నారు. రైతుబంధు కాదు..... కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తే రైతు భరోసా పేరిట రూ. 15000 సంవత్సరానికి అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్న ఆ మాట మరచిపోయిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది ఒక మాట మిగతా మంత్రులు ఒక మాట అంటూ మోసం చేస్తున్నారని అన్నారు. రబి సీజన్ పూర్తయిన ఇప్పటి వరకు రైతు భరోసా గాని రైతు బంధు గాని వేయకపోవడం రైతులను ముంచినట్లేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను తీరుస్తామని చెప్పి వాటిని నెరవేర్చలేక ఇతర పార్టీలపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. మూసి పేరిట, హైడ్రా పేరిట ప్రజలను భయభ్రాంతులను చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తన దౌర్జన్య కాండను ప్రజలకు తెలుపుతుందని అన్నారు. ఇప్పటికైనా రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, అపరాధ ముత్యం రాజు, కృష్ణ, సంఘం ఐలయ్య, కిరణ్, తొగరు బిక్షపతి, వర్ధినేని రవీందర్ రావు, చింత శ్రీనివాస్, పంజాల కుమారస్వామి, ఇమ్రాన్, శ్రీధర్, రమేష్ పాల్గొన్నారు.

## ప్రజలు వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి)**

చేశారు.ముందుగా ఓపి, సిబ్బంది రిజిస్టర్, రక్త పరీక్షల ల్యాబ్, ఇన్ పేషెంట్ గదులు ఆసుపత్రి ఆవరణ, మందులను పరిశీలించి పరిశీలించారు. అనంతరం దవాఖానాలో ఉన్న పలువురు రోగులతో మాట్లాడారు. అంబేద్కర్ నగర్ అర్బన్ పిహెచ్సి పరిధిలో గత నెలలో ఎన్ని కాన్పులు అయ్యాయో వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. 18 డెలివరీలం అయ్యాయని ఆమె కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కలెక్టర్ పలువురు బాలింతలతో ఫోన్లో మాట్లాడారు. ఎక్కడ ఆస్పత్రి లో డెలివరీ అయ్యారు? పాప అలాగే బాలింత ఆరోగ్య సమాచారాన్ని ఆరాతీశారు. అలాగే డెలివరీకి సమయం ఉన్న గర్భిణులతోనూ ఫోన్లో మాట్లాడారు. ఆస్పత్రిలో అందిస్తున్న సేవలు, మందుల వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని, ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకునేలా అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. సహజ కాన్పులు అయ్యేలా గర్భిణులకు సలహాలు, సూచనలు శిక్షణ అందించాలని ఆదేశిం చారు. కలెక్టర్ వెంట వైద్యాధికారి కృష్ణవేణి, ఆయా అర్బన్ పి హెచ్ సీ ల వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బిఆర్ఎస్ నాయకులు రహదారిపై నిరసన...

**-బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై నిరసన చేపట్టారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుందని ఆరోపించారు. ఈ సందర్భం గా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన దొంగ హామీలను నెరవేర్చకుండా మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తుందని రైతులకు రైతుబంధు ఇవ్వకుండా రైతు భరోసా అందించకుండా 24 గంటల విద్యుత్ అందించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బిఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి,బంజారా సంఘము అధ్యక్షులు, గుగులోత్ సురేష్ నాయక్, మాజీ జిల్లా కో ఆప్షన్, చంద్ పాషా,మలోత్ సంతోష్ నాయక్,పంబల హన్మాండ్లు,గద్దరాశి భగవంతం, మాజీ ఉప సర్పంచ్ బోయిని రవి,రఫి,పెడతనపల్లి శేఖర్, తటిలంక ప్రభాకర్, గుగులోత్ దేవేందర్, భూత శ్రీనివాస్,పర్మల పార్శాం ములు,గ్రామ శాఖ కముటాం నాగరాజు, గొల్లపల్లి రాజు,దేవయ్య, కనుక రాజు, పెంట మల్లేశం, భూక్య పిర్యా నాయక్, గుగులోత్ తిరుపతి నాయక్,జోగుల నవీన్,తులసిరామ్ నాయక్,శివరాం,పెంట దేవరాజ్, ఆకుల శివ,ఆకుల సత్యం పాల్గొన్నారు.

## బాల్య మిత్రుడి తల్లికి అండగా నిలిచిన దోస్తులు..

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

బడిలో కలిసి చదువుకుని ఇరవై ఏండ్లు గడిచినా తమ మిత్రున్ని మరచిపోలేదు. చిన్ననాటి స్నేహితుడుఉన్న ఊరును, కన్నతల్లిని విడిచి కొన్ని ఏండ్లుగా కనిపించక పోయేసరికి స్నేహితుడి తల్లి మతిస్థిమితం కోల్పోగా చిన్న నాటి మిత్రుడి తల్లి దినిస్థితిని చూడలేక హక్కున చేర్చుకొని అండగా నిలిచి స్నేహానికి అర్థం చెప్పారు ఆ స్నేహితులు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన దొంత మహేందర్ గత కొన్ని ఏండ్ల క్రితం వ్యాపారం కోసం అప్పు చేసి వడ్డీలు కట్టలేక, కన్నతల్లిని, ఇంటిని, ఊరుని వదిలి వెళ్లి ఏండ్లు గడిచిన తిరిగి రాకపోవడంతో తల్లి దొంత ఎల్లవ్వ కొడుకుపై బెంగతో మతిస్థిమితాన్ని కోల్పోయి దీనస్థితిలో స్థితిలో ఉండగామహేందర్ బాల్య స్నేహితులు మేమున్నామని ముందుకు వచ్చి సహాయ పౌండేషన్ ద్వారా రెండు నెలల సరిపడ నిత్యవసర సరుకులు, చీరలు, దుప్పట్లు, టవాళ్లు అందిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమలో ఒకరైన మహేం దర్ కుటుంబానికి సహాయం చేయడం సంతో షంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ఫౌండేషన్ అధ్యక్షులు లద్దునూరి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షాదుల్లా, ఉపాధ్యక్షులు దుబ్బాక సతీష్, సభ్యులు శరవింద్, ఎడ్ల సందీప్, కోల బాపురెడ్డి, రామిండ్ల బాబు, సందుపట్ల రాజిరెడ్డి, అజీజ్, బాలకృష్ణ, శ్రీధర్, దరిపెల్లి భాస్కర్, విష్ణు, సత్యనారాయణ, లింగమూర్తి, దోమల భాస్కర్ లు పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకూ వెనుకాడం

## - కరీంనగర్ ఎంప్లాయిస్ జేఏసీ - ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతున్న జేఏసీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్నటువంటి సమస్యలను సాధించుకోవడానికి ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల ఆత్మాభిమానాన్ని నిలుపుకోవడానికి ఉద్యమ కార్యచరణకు సిద్ధమని ఎంప్లాయిస్ జేఏసీ పేర్కొంది. ఆదివారం స్థానిక మంకమ్మ తోటలోని టీఎన్జీవోస్ భవన్లో టీఎన్జీవో చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జేఏసీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఏసీ భాగస్వామ్య సంఘాలు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంఘాలు పాల్గొన్నాయి. గత ప్రభుత్వ మాదిరిగా కాకుండా ప్రతి నెల మొదటి తారీకు నే జీతాలు ఇస్తున్నందుకు ప్రభుత్వానికి అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కరీంనగర్ జిల్లా జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ముక్తకంఠంతో కృతజ్ఞతలు తెలియజేసింది. అనంతరం పెండింగ్లో ఉన్న ఐదు డిఏల మంజూరు, మెరుగైన టువంటి అందరికీ ఆమోదయోగ్య మైనటువంటి పిఆర్సి, ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు భరోసా కల్పించే మెడికల్ హెల్త్ స్కీం, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు, పెండింగ్ బిల్లుల మంజూరు,317 బాధితులకు న్యాయం తదితర అత్యవసర డిమాండ్లను సత్వరం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జేఏసీ సూచనల మేరకు ఉద్యమ కార్యాచరణకు సన్నాహక సమావేశం వాడి వేడిగా జరిగింది. ఈ సన్నాహక సమావేశంలో పలువురు సంఘాల బాధ్యులు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఉద్యోగ ఉపాధ్యాయుల పెన్షనర్లను తమ ప్రభుత్వంలో భాగంగా గుర్తించడం లేదని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు హక్కుగా రావలసినటువంటి కనీస చెల్లింపులను తాత్సారం చేస్తూ, సంవత్సరాల తరబడి నాన్చుతూ, పెండింగ్లో పెడుతూ వారి ఆత్మాభిమానం దెబ్బతినేలా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని, అవసరమైన సందర్భంలో మేనిఫెస్టోలో అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తామని తమది ప్రజా ప్రభుత్వమని పేర్కొంటూ ఈరోజు వరకు కూడా సమస్యల సాధనకు జేఏసీ నాయకులను చర్చలకు పిలువకపోవడం కనీసం సమస్యల సాధన వైపుగా చర్యలు చేపట్టకపోవడం, డిఏలు మంజూరు చేయకపోవడం పైగా పండుగ కానుకలు అటూ పత్రికల్లో వస్తున్నటువంటి ప్రకటనలు బాధాకరమని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమం ప్రభుత్వాల బాధ్యత అని వారు పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర జేఏసీ తీసుకునే అన్ని నిర్ణయాలకు కట్టుబడి ఉంటామని జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సింహభాగంలో ఉద్యమ కార్యచరణను విజయవంతం చేస్తామని ఏకగ్రీవ తీర్మానాన్ని అందరూ ఆమోదించారు. ప్రభుత్వం వెంటనే నష్ట నివారణ చర్యలు చేపట్టకపోతే సకల జనుల సమ్మెతరహా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమ నిర్మాణం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ, విశ్రాంతి ఉద్యోగులు సంఘాల బాధ్యులు, జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో, సంగెం లక్ష్మణరావు కట్ట రవీంద్ర చారి పి ఆర్ శ్రీనివాస్ కరుణాకర్ రెడ్డి జయపాల్ రెడ్డి తూముల తిరుపతి నరహరి గోనె శ్రీనివాస్ ముల్కల కుమార్ ఆదర్శన్ రెడ్డి ఎంఏ ఖాద్రి ఖాజా మంజూర్అలీ, కరుణాకర్, చంద్రశేఖర్ ,వెలిచాల వెంకటస్వామి పాతూరి రాజిరెడ్డి, ఏం రామ్మోహన్, కోట రామస్వామి, యు.ఎంకన్న, జి.నర్సయ్య, ఎం.ఎ.హమీద్, పి.కేశవ రెడ్డి, సురేందర్ రెడ్డి, శశిధర్ శర్మ, ఈ.శారద, లలితమేరి,మహేందర్ రెడ్డి, ప్రేమ్ సాగర్, జి.ప్రభాకర్ రెడ్డి, రాగి శ్రీనివాస్, నాగరాజు, యం.కిరణ్ కుమార్, జి.రమేష్ , సునీత, సరిత, విజయ లక్మి, సుష్మిత, స్వరూప, ఏ.వి.రాజేశ్వర్ రావు, శంకర్, సలావుద్దీన్ రాజేశ్వర్ రావు, సర్దార్ హర్మేందర్ సింగ్, శ్రీ సుమంత్ రావు, కొండయ్య, పి.కిషన్, నాగరాజు, జిలలుద్దీన్ అక్బర్, బల్బీర్ సింగ్, లవ కుమార్, కర్ణకర్, కమలాకర్, అజ్గర్, నర్సయ్య, అభిషేక్, గిరిధర్ రావు, అజయ్ తదితర బాధ్యులు పాల్గొన్నారు.





## లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య చొప్పదండి**

చొప్పదండి లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గంను ఆదివారం ఎన్నుకున్నారు. లారీ ఓనర్స్ అసోసి యేషన్ అధ్యక్షులుగా గుంటీ ఎల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్య దర్శిగా ఆవుల లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా నలుమాచు కాశీనాదం, మేడి మల్లే శం, సహాయ కార్యదర్శిగా జాతరకొండ పర్వతాలు, మందల రాజిరెడ్డి, కోశాధికారిగా కటుకం మల్లికార్జున్, ముఖ్య సలహాదారు కొల్లూరి ఆనం దం, తొడుపునూరి లక్షమయ్య, మాదురి శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులుగా చేపూరి రాజు, యం.డి.రహీం, మునిగం టి శ్రీనివాస్, గొల్లిపెల్లి రాజేందర్, పొట్టల శ్రీనివాస్,జెట్టి మల్లేశం, యం.డి.సులేమాన్,పెసరి శ్రీనివాస్లును ఎన్నుకయ్యారు. కార్యక్రమంలో లారీ ఓనర్లు పాల్గొన్నారు.



## ఉమ్మడి జిల్లా స్థాయి ఖోఖో పోటీలను ప్రారంభించిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 18 ఖోఖో ఛాంపియన్షిప్ క్రీడా పోటీలను అంబేడ్కర్ స్టేడియంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు. ఉమ్మడి జిల్లా ఖోఖో క్రీడా పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకొని నరేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక ఉల్లాసానికి తోడ్పాటు నందిస్తాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని త్వరలో క్రీడా యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేయబోతుందని అన్నారు.క్రీడా పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.కరీంనగర్ జిల్లా ఖ్యాతిని ఖోఖో విభాగంలో అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయాలని కోరారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు యస్.జి.ఎఫ్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో ప్రశంసా పత్రాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రపంచ క్రీడల్లో క్రికెట్కు ప్రత్యేక స్థానం ఉన్నదని మరియు చాలా మంది క్రికెట్ ఆడటానికి ఆసక్తి చూపుతారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు.కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందిన విద్యార్థు లు యన్.జి.ఎఫ్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ చాటి ప్రశంస పత్రాలు సాధించిన సందర్భంగా ఏర్పాటుచేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరైనారు.ఇటీవల కాలంలో జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలో యన్.జి.ఎఫ్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో పాఠశాలకు చెందిన యన్.సుమేద్, 9వ తరగతి మరియు యన్.ప్రద్యుమ్న, 8వ తరగతి రాష్ట్ర స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చినందుకు ప్రశంసా పత్రాలను సాధించారని హర్షం వ్యక్తం చేస్తు వారిరువురికి పుష్పగుచ్ఛాలందజేసి రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్తో ఉద్యోగి తీవ్రగాయాలు

**సూర్య కొత్తపల్లి కరీంనగర్ రూరల్**

కరీంనగర్ రూరల్ మండలంలోని చేగుర్తి గ్రామంలో విద్యుత్ శాఖతో ట్రాన్స్కో అసిస్టెంట్ లైన్మెన్ శ్రీకాంత్కు తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం విద్యుత్ స్తంభంపై విద్యుత్తు మరమ్మత్తులు పనులు చేస్తుండగా కరెంట్ షాక్కు గురికావడంతో శ్రీకాంత్ శరీరం కాలిపోయింది. అక్కడున్నవారు అప్రమత్తమై శ్రీకాంత్ను చికిత్స నిమిత్తం హాస్పిటల్కు తరలించారు.

## ఏ డీ ఈ కొలుపుల రాజుకు సన్మానం

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్ బీ ఎన్ పి డీ సి ఎల్ అర్బన్ ఏ డీ ఈ కొలుపుల రాజును ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ తన అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ప్రసన్నా హరికృష్ణ టీం సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశుమందిర్కు ఒక లక్ష విరాళం

**సూర్య కరీంనగర్ టౌన్**



శ్రీ సరస్వతీ విద్యాపీఠం ద్వారా నిర్వహింపబడుచున్న శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల కరినగరమును ఇంటర్నేషనల్ స్కూల్గా మార్పు చేయుటకు విద్యాపీఠం సంకల్పించినది. అందులో భాగంగా పాఠశాలలో చేపట్టిన భవన నిర్మాణమునకు పాఠశాల పూర్వ విద్యార్థి అమెరికాలో ఉంటున్న జొన్నల మాధవీలత వారి తల్లిదండ్రులైన జొన్నల హనుమంతరెడ్డి దంపతుల ద్వారా 1,00,000/- లక్ష రూపాయలు చెక్కు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు బలమూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారా యణ, సహ కార్యదర్శి కొండ గంగాధర్, రాపర్తి శ్రీనివాస్, తాటి రాజేశ్వర రావు, శ్రీరామోజు రవి తదితరులు పాల్గొన్నారని ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## తాటి చెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

**సూర్య చొప్పదండి**



చొప్పదండి మండలం వెదురుగట్ట గ్రామానికి చెందిన మడ్డి లక్ష్మయ్య (58) అనే గీతాకార్మికుడు ప్రమాదవశాత్తు ఈత చెట్టు పై నుండి జారీ పడి తీవ్ర గాయాలపాలయ్యాడు.లక్ష్మయ్యకు నడుము విరిగగా కుటుంబ సభ్యులు కరీంనగర్ ఆసుపత్రి కి తరలించారు.కుల వృత్తి ని నమ్ముకొని రోజువారీగా కుటుంబాన్ని పోషిస్తున్న లక్ష్మయ్య ఆ కుటుంబ పెద్ద గాయాలపాలవడంతో దిక్కులేని పరిస్థితుల్లో ఉందని వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ్ సంఘం అధ్యక్షులు పరుశరామ్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా సంకష్టహర చతుర్థి పూజలు

**సూర్య కొత్తపల్లి**



సంకష్టహర చతుర్థి సందర్భంగా ఆదివారం కరీంనగర్ మండలం నగునూర్లోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలోని లక్ష్మీగణపతికి ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఘన పూజలు జరిగాయి. స్వామి వారలకు విశేష అభిషేకం, ఫల పంచామృతాభిషేకం, విశేష హారతి పూజ కార్యక్రమాలను ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ పూజల్లో ఆలయ కమిటి బాధ్యులు వంగల లక్ష్మన్తో పాటు భక్తులు పాల్గోన్నారు.

## గన్నేరువరం మండల అధ్యక్ష, కార్యదర్శుల నియామకం

**సూర్య గన్నేరువరం**



నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ (NHRC) బిజాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల భద్రయ్య చేతుల మీదుగా గన్నేరువరం మండల అధ్యక్షులుగా బూట్ల సంపత్, ప్రధాన కార్యదర్శి గా బత్తుల సంపత్లకు జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశం లో నియామక పత్రం అందచేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల భద్రయ్య మాట్లాడుతూ పేద ప్రజల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా ఉంటూ రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతీ పౌరుడు వినియోగించుకునేలా కృషి చేయాలని అన్నారు.

## మైసమ్మ తల్లి అమ్మవారి అఖండ హారతిలో పాల్గొన్న పురుమల్ల

**సూర్య కరీంనగర్ టౌన్**



శ్రీపురం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మైసమ్మ తల్లి అమ్మవారి అఖండ హారతిలో పురుమల్ల లలితా-శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చినారు. అనం తరం ఆలయ కమిటీ సభ్యులు పురుమల్ల దంపతులను శాలువాతో సత్కరిం చారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆ అమ్మవారి ఆశీస్సులతో, దయతో కాలనీ వాసులు అందరు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ కోరారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఫలపంచామృతాభిషేకం

**సూర్య కొత్తపల్లి**



కృతికా నక్షత్రం సందర్భంగా ఆదివారం కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో కొలువై ఉన్న ఉమాసుతుడైన శ్రీ వల్లిదేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి వారలకు ఆలయ ధర్మా ధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు విశేష అభిషేకం, ఫలపంచామృతాభిషేకం, విశేష హారతి, ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మన్పాటు భక్తులు పాల్గోన్నారు.

## జగిత్యాలలో "శ్రీనివాసు"ల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య జగిత్యాల టౌన్**




జగిత్యాల జిల్లాలోని శ్రీనివాస్ పేరు గల వారంతా వాట్సాప్ గ్రూప్ పెట్టి అందులో అందరూ శ్రీనివాస్‌లే చేరారు. ఒకే పేరుతో ఉన్న వ్యక్తులంతా ఆదివారం వర్తక సంఘంలో కలిశారు అక్కడి నుండి పాత మార్కెట్లోని వెంకటేశ్వర ఆలయం వరకు జై శ్రీనివాస్ జై జై శ్రీనివాస్, ఓం నమో వెంకటేశాయ, అంటూ నినాదాలు చేస్తూ పాదయాత్రతో వెళ్లి వెంకటేశ్వర ఆలయంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య పూజా కార్యక్రమాలు శ్రీనివాసుల అందరికీ పురోహితులు పేరుపేరునా గోత్ర నామాలతో అర్చన కార్యక్రమాలు జరిపించారు. శ్రీనివాస్ పేరు ఉన్న వారి కోసం వాట్సాప్ గ్రూప్ పెట్టాలని శ్రీనివాస్ దైవాజ్ఞకు ఆలోచన వచ్చింది. దీంతో వూట్కూరి శ్రీనివాస్ రెడ్డి కరీంనగర్ పట్టణ శ్రీనివాసులు సమూహము అనే వాట్సప్ గ్రూపును ఏడాది క్రితం ఏర్పాటు చేశారు. ఉమ్మడి కరీంనగర్ శ్రీనివాస్ గ్రూపుల అనుసరించి జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన పిట్టల శ్రీనివాస్ "జగిత్యాల జిల్లా 1 శ్రీనివాస్‌ల గ్రూప్" ను 15 రోజుల క్రితం చేశాడు. ఈ గ్రూపులో శ్రీనివాస్ పేరుతో ఉన్న జగిత్యాల జిల్లా శ్రీనివాస్ పేరు గల 1024 మంది జాయిన్ అయ్యారు. అనంతరం సమకాలిన అంశాలు చర్చల అనంతరం గ్రూప్ సభ్యులంతా కలవాలన్న ఆలోచనతో శ్రీనివాసల ఆత్మీయ సమ్మేళనం మొదటిసారిగా వెంకటేశ్వర ఆలయంలో ఏర్పాటు చేసినట్టు అడ్మిన్ పిట్టల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రూప్ అడ్మిన్ పిట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీనివాస్ అనే పేరు చాలా మంది కుటుంబాల్లో పెద్దలు పెట్టేవారు. కానీ ఈ రోజులలో శ్రీనివాస అనే పేరు గత 30 సంవత్సరాల నుండి చూస్తే ఈ పేరు కనుమరుగైతుందని వాపోయారు. శ్రీనివాస్ అనే పేరు గలవారు అతి సున్నితమైన మనసు గల వారిని తమ కుటుంబ బాధ్యత విషయాల్లో కీలకపాత్ర పోషిస్తారని తమ కుటుంబంలో ఏ ఆపద వచ్చిన ముందుండి నడిపిస్తారని కూడా వెనుకాడరని సమాజంలో తమ పేరు విశిష్టతను చాటేలా అనేక కార్యక్రమాలలో తమ పాత్ర కీలకమని అన్నారు. త్వరలో రెండు తెలుగు రాష్ట్రాలతో శ్రీనివాస్ అనే పేరు ఉన్న లక్షల మందితో సమావేశం నిర్వహించి ప్రపంచ రికార్డు నెల కల్పుతామని అన్నారు, గ్రూప్ను ముందుండి నడిపించిన జగిత్యాల జిల్లా ఆవోపా అధ్యక్షుడు రాజేశుని శ్రీనివాస్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా శ్రీనివాసుల 1st గ్రూప్ ద్వారా జగిత్యాల జిల్లాలోని పేద ప్రజలకు, అనాథలకు వృద్ధులకు సామాజిక సేవా కార్యక్రమాలు చేద్దామని త్వరలో తల సేమియా బాధితులకు సాయపడాలని ఉచిత వైద్య శిబిరాలను ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందిద్దామని తల సేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు బ్లడ్ డొనేట్ క్యాంపులు చేద్దామని అన్నారు. పలువురు పెద్దలు మాట్లాడుతూ మార్మూల గ్రామాలలోని విద్యార్థులు యువకులు చెడు వ్యసనాలకు గురవుతున్నారు కాబట్టి వారిని మన శ్రీనివాసుల గ్రూప్ సభ్యులందరము అవేర్నెస్ కల్పించేలా క్యాంపులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లాలోని 200 మంది శ్రీనివాసులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసం కాదు... ప్రజా లబ్ధి కోసమే నా శ్రమ

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, లక్ష్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ముస్తాఖ్ అలీ**

**సూర్య కోరుట్ల**






రాజకీయమంటే స్వార్థం కోసం కాదు. ప్రజల మేలు కోసం,సమాజ సేవ కోసం అని భావించే నాయకులు చాలా అరుదుగా ఉంటారు. ఈ కోవకు చెందిన వారే పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, లక్ష్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ముస్తాఖ్ అలీ. సాధారణంగా మేనిఫెస్టోలో రాజకీయ నాయకులు తాము ఎన్నికైన తర్వాత నెరవేర్చే కార్యాల గురించి వివరిస్తారు. అంత వరకు ప్రచారంపైనే దృష్టి పెడతారు. ఇందుకు భిన్నంగా డాక్టర్ ముస్తాక్ అలీ మాత్రం గురజాడ మాటల ప్రకారం వట్టి మాటలు కట్టిపెట్టి గట్టిగా మేలు తలపెడుతున్నాడు. గత నెల రోజుల క్రితం ముస్తాఖ్ అలీ జగిత్యాల జిల్లా కోరుట్ల ప్రాంతంలో పర్యటించారు. తాను ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత పట్టభద్రుల మేలుకొరకై ఒక గ్రంథాలయాన్ని స్థాపిస్తానని మాట ఇచ్చారు. కానీ ప్రస్తుతం జరుగుతున్న పోటీ పరీక్షలు, పెరుగుతున్న నిరుద్యోగం దృష్ట్యా గ్రంథాలయాన్ని అత్యవసరవని భావించి ఆ గ్రంథాలయంలోనే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ మరియు కెరీర్ గైడెన్స్‌ని కూడా అదనంగా జత చేసి ఆదివా రం నాడు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థు లకు ఉపయోగపడే విధంగా అన్ని పుస్తకాలు, అవసరమైన నైపుణ్యాలను పెంచుకునే వెసులు బాటు ఇందులో ఉంది. పోటీ ప్రపంచంలో అవకాశాలను అందుపుచ్చుకునే విధం గా కెరీర్ గైడెన్స్‌ని కూడా ఇందులో ఏర్పాటు చేయించారు. ఎవరి మీద ఆధారపడకుండా తన సొంత నిధులతోనే ఈ పనికి పూనుకోవడం ముస్తాక్ అలీ నిస్వార్థ సేవకు తార్కాణం. డాక్టర్ ముస్తాక్ అలీ మాట్లాడుతూ "ఎమ్మెల్సీ గా ఎన్నికైన తర్వాత నేను చేయబోయే తొలి సంతకం కోరుట్ల గ్రంథాలయ స్థాపనకే అని మాట ఇచ్చాను. కానీ వాస్తవ పరిస్థి తుల దృష్ట్యా పట్టభద్రులకు లబ్ధిని చేకూర్చే ఈ మంచి పనిని ముందు గానే చేయడం సబబు అనిపించింది. ఈ అవకాశాన్ని ప్రాంతీయ పట్టభద్రు లంతా ఉపయోగించుకొని ప్రయోజనం పొందు కోవాలని ఆశిస్తున్నానని అన్నారు. ఈ గ్రంథాల య నిర్వహణ బాధ్యతను "ఆల్ ఇండియా ఐడి యల్ టీచర్స్ అసోసియేషన్ (ఏ ఐ ఐ టి ఏ)కు అప్పగిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ముస్తాక్ అలీ ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈ గ్రంథాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏ ఐ ఐ టి ఏ ప్రతినిధులు, కోరుట్ల ప్రాంత ప్రము ఖులు పట్టబద్రులు పాల్గొని ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## గంగపుత్రులు ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల అర్బన్**



గంగపుత్రులు ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. మత్స్యకా రులకు 100% సబ్సిడీతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ చింతకుంట చెరువు వద్ద ఆదివారం చెరువు లో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చింత కుంట చెరువులో 2 లక్షల చేప పిల్లలు విడుదల చేయటం జరిగిందన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో 155 చెరువుల్లో 20 లక్షల చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టాం అని తెలిపారు. గంగ పుత్రులు సమస్యల పరిష్కారం కోసం ఎల్లపుడూ కృషి చేస్తా అని హామీ ఇచ్చారు. మత్స్య పారిశ్రామిక సంఘంలో మహిళలు భాగస్వామ్యం పెరగాలని అభిప్రాయపడ్డారు. 20 లక్షలతో రైతు బజార్‌లో చేపల మార్కెట్ అభివృద్ధి చేశాం అని గుర్తు చేశారు. రైతు బజార్ నేడు హెూల్ సెల్ మార్కెట్‌కు అడ్డాగా మారిందన్నారు. జగిత్యాల బీట్ బజార్‌లో 4 కోట్లతో సమీకృత మార్కెట్ ఏర్పాటు చేశామని, వెజ్ నాన్ వేజ్ మార్కెట్‌తో జగిత్యాల ప్రజలకు మత్స్య కారులకు లాభదాయకం అన్నారు. రోడ్లపై మాంసం,చేపల విక్రయం ఆరోగ్య దాయకం కాదని, మార్కెట్‌ల విజయవంతానికి అందరూ కలిసి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, జిల్లా మత్స్య శాఖ అధికారి,మున్సిపల్ కమిషనర్ చిరంజీవి,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,జిల్లా సంఘం అద్యక్షులు ప్రవీణ్, పట్టణసంఘం అధ్యక్షులు గుమ్మల అంజయ్య, కౌన్సిలర్‌లు బాలే లత శంకర్, పద్మ పవన్, జుంభర్తి రాజ్ కుమార్, పాంబాల రాంకుమార్, క్యాధసు నవీన్, పాక్స్ డైరెక్టర్ ఆరుముల్ల గంగారం, బాల ముకుందం, జుంభర్తి శంకర్, గంగాపుత్ర సంఘం సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన ప్రభుత్వం

**సూర్య పెగడపల్లి**



ఎకరానికి 15 వేల రూపాయలు రైతు భరోసా ఇస్తామని చెప్పి నమ్మించి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని మండల బిఆర్ఎస్ నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు. సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రైతు భరోసా కల్పిస్తామని చెప్పి రైతులను మోసం చేశారని ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని, ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ఉప్పు గండ్ల నరేందర్ రెడ్డి, గాజుల గంగాధర్, ఉప్పులాంచ లక్ష్మణ్, బాలుసాని శ్రీనివాస్, నేరెళ్ల గంగాధర్, తోట మహేందర్, మడిగల తిరుపతి, కాసెట్టి వీరేశం, శాంతపు రావ్ భోగ లక్ష్మీనారాయణ,పాల్గొన్నారు.

## రైతులకు వెంటనే రుణమాఫీ రైతు భరోసా అమలు చేయాలి

**- బిఆర్ఎస్ నాయకులు**

**సూర్య మల్యాల**



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వెంటనే రుణమాఫీ రైతు భరోసా అమలు చేయాలంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిరస న కార్యక్రమం పిలుపు మేరకు ఆదివారం మండల కేంద్రంలో బ్యాక్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారుఈ సందర్భంగా సింగల్ విండో చైర్మన్ బోయినపల్లి మధుసూదన్ రావు మాట్లాడుతూ గత కెసిఆర్ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు ఇబ్బంది పడుతున్న అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బద్దం తిరుపతిరెడ్డి, సామల దేవరాజం, పోచమ్మల్ల ప్రవీణ్ కుమార్, కొంక నర్సయ్య, ఎండి అజార్, పోతరాజు శ్రీనివాస్, మిట్టపెల్లి దశరథం, భూమయ్య, వెంకటేష్, లింగయ్య, శీను తదితరులు పాల్గొన్నారు

## రైతు భరోస నిధులను వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ నిరసన కార్యక్రమం

**సూర్య ఎండపల్లి**



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారం ఎండపల్లి మండల కేంద్రంలోని రాజారాంపల్లి స్థానిక చౌరస్తాలో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రైతు భరోస నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సింహాచలం జగన్,ఏలేటి చంద్రా రెడ్డి, గాజుల మల్లేశం, పడిదం మొగిలి, మెరుగు జానీ జంపయ్య దుర్గం కృష్ణ, పడిదం మొగిలి, పడిదం వెంకటేష్, మైలవరపు సతీష్,అరికెల్ల మహేందర్, గాదం భాస్కర్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగిత్యాల-ముంబై దాదర్ రైలు సర్వీసు పునః ప్రారంభం

**సూర్య జగిత్యాల**



జగిత్యాలలోని లింగంపేట రైల్వే స్టేషన్ నుండి ముంబై దాదర్ వరకు రైలు సర్వీసు ప్రతి బుధవారం సాయంత్రం 5:46 నిమిషాలకు తిరిగి పునఃప్రారం భం కానుందని రైల్వే అధికారులు తెలిపారు. పరిసర ప్రాంత ప్రజలు ఈ రైలు సేవను సద్వినియోగం చేసుకో వచ్చన్నారు. ఈ రైలు గురువారం మధ్యాహ్నం 1:25 నిమిషాలకు ముంబై దాదర్ చేరుకుంటుందని వివరించారు. ఇదే రైలు తిరిగి గురువారం మధ్యా హ్నం 03:25 నిమిషాలకు ముంబై (దాదర్) నుండి బయలుదేరి, శుక్రవా రం ఉదయం 11:49 నిమిషాలకు జగిత్యాల చేరుకుంటుందని రైల్వే అధికా రులు తెలిపారు.ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# గంజాయికి అడ్డాగా మారిన గోదావరిఖని

## - పోలీసుల నిఘా వైఫల్యమే కారణమా ! - లేక క్రింది స్థాయి సిబ్బంది పాత్ర ఏమైనా ఉందా !

**సూర్య-గోదావరిఖని**

గంజాయి రవాణాతో పాటు సరఫరాదారులపై కఠిన చర్యలు చేపట్టాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎక్కడో ఒకచోట నిత్యం గంజాయి పట్టుబడడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇక్కడ పోలీసుల నిఘా ఉన్నప్పటికీ గంజాయి ఇతర రాష్ట్రాల నుంచి వివిధ రూపాల్లో వస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. రోడ్డు, రైలు మార్గంలో పెద్ద ఎత్తున అక్రమ రవాణా జరుగుతుందని, పోలీసులు తనిఖీలు విస్తృతం కావడంతో అక్రమార్కులు ఏదో రూపంలో యథేచ్ఛగా రవాణా చేస్తున్నారు. గంజాయి రవాణా చేసే బడా స్మగ్లర్లు కొంతమంది యువతను గంజాయికి బానిసలుగా చేసుకొని వారితో ఈ దందా నడిపిస్తున్నారనే అనుమానాలు ఉన్నాయి. ఇతర రాష్ట్రాల్లో తక్కువ ధరకు కొనుగోలు చేసి కొంతమంది యువతతో రవాణా చేయిస్తూ బడా స్మగ్మర్లు కాసులు గడిస్తున్నారు. ఒకవేళ పట్టుబడితే గంజాయి కి బానిసైన యువకులు బలవుతున్నారు తప్ప పెద్దవారు మాత్రం పోలీసులకు చిక్కడం లేదు. గంజాయికి అలవాటుపడి యువకులు తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అనేక సందర్భాల్లో సూచిస్తున్నప్పటికీ, కొంతమంది యువకులు



మాత్రం గంజాయిని వీడడం లేదు. ఇటీవల జరుగుతున్న నేరాలను పరిగణలోకి తీసుకుంటే కేవలం గంజాయి మత్తులో యువత నేరాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. గంజాయి అక్రమ రవాణాదారులకు అడ్డుకట్ట వేయడంతోపాటు వ్యసనంతో అనారోగ్యం పాలైన వారిని దృష్టి మరల్చేలా పోలీసు అధికారులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ పెద్దగా ఫలితం కనిపించడం లేదు. పోలీసులు ఒక దశలో పీడీ యాక్ట్ అమలు కూడా చేస్తామంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ అసలు గంజాయి ఎక్కడి నుంచి వస్తుంది. ఎలా సరఫరా అవుతుంది అనే విషయాలు అంతు పట్టని రహస్యంగా మారింది. పోలీసు శాఖలోని క్రింది స్థాయి సిబ్బంది కనుసన్నల్లో గంజాయి అక్రమ రవాణా జరుగుతుందనే ప్రచారం సైతం ఇక్కడ లేకపోలేదు. ఇది నిజమా లేక అబద్ధమా అనే విషయాలను పక్కన పెడితే, పోలీసులు దాడులు జరిపిన సమయాల్లో ఏదో ఒకచోట గంజాయితో కొంతమంది యువత పట్టుబడడం జరుగుతుంది. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల పోలీసులు 24 మంది గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులను అరెస్టు చేసి వారి దగ్గర నుండి 16 కిలోల గంజాయిని పట్టుకోవడం చూస్తుంటే అసలు గంజాయి ఎక్కడి నుంచి వస్తుంది అనే ప్రశ్నలు వెలువడుతున్నాయి. శనివారం రాత్రి పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు ఇద్దరు యువకులు బైక్ పై వచ్చి పట్టణంలోని సింగరేణి మిలీనియం క్వార్టర్స్ ఏరియాలోని చెట్ల పొదల్లో సిగరెట్‌లో గంజాయి పెట్టుకుని సేవిస్తూ పట్టుబ డ్డారు. ఇలాంటి పట్టుబడడాలు నిత్యం ఏదో ఒకచోట జరుగుతుండడంతో పోలీసుల నిఘ వైఫల్యం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. పై స్థాయి అధికారులు గంజాయి అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతూ కఠిన చర్యలు తీసుకుంటున్నప్ప టికీ, క్రింది స్థాయి సిబ్బంది కొంతమంది చేసే తప్పిదాలతో గంజాయి అక్రమ రవాణా జరుగుతుందా అనే అనుమానాలు రేకెత్తుతు న్నాయి. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గంజాయి అక్రమ రవాణాపై మరింత గా ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఉందని బాధిత యువ త తల్లిదండ్రులు వేడుకుంటుండగా, పోలీసు ఉన్నతాధికారులు క్రింది స్థాయి సిబ్బందిపై నిఘా పెడితే గంజాయి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయవచ్చని పలువురు సూచిస్తున్నారు.

# రైతులను నమ్మించి నట్టేట ముంచిన కాంగ్రెస్..!

## - కమాన్ పూర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకుల నిరసన
## - అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి హామీలు అమలు చేయాలని వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**

కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి ఆచరణలో అమలు కానీ హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎగ్గొట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఆరోపిస్తూ ఇప్పటికైన ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కమాన్పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఆఆదివారం బీఆర్ఎస్ నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. రైతులకు రుణమాఫీ పేరిట మోసం, మహిళలకు రూ.2500 పేరిట మోసం, ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి తులం బంగారం పేరిట మోసం, విద్యార్థులకు స్కూటీల పేరిట మోసం, వికలాంగులకు, వితంతువులకు, వృద్ధులకు, పించన్ పెంపు పేరిట మోసం, ఆటో డ్రైవర్లకు



రూ.12 వేల పేరిట మోసం, రైతులకు పంటలు బోనస్ పేరిట మోసం, బతుకమ్మ పండుగకు చీరల పేరిట మోసం, రైతు బంధు పెంపు పేరిట మోసం, 2 లక్షల ఉద్యోగాలంటూ మోసం ఇలా చెప్పుకుంటూ పోతే.. కాంగ్రెస్ పార్టీ మోసాలకు కొదవే లేదంటూ బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను ఓట్ల కోసం అధికారం కోసం పావుగా వాడుకున్నారే తప్పా నిజాయితీగా, చిత్తశుద్ధిగా ఇచ్చిన హామీలను అమలు చేసే గురుతర బాధ్యతతో కాంగ్రెస్ పార్టీ లేదనే విషయం స్పష్టమవుతుందన్నారు. గ్యారెంటీల పేరిట వారంటీలేని పథకాలను ప్రచారం చేసి ప్రజలను తీవ్ర మోసానికి కాంగ్రెస్ పార్టీ గురి చేసిందన్నారు. రాబోయే కాలంలో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, మాజీ ఎఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మిమల్లు, మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ ఉప సర్పంచ్ పోలుదాసరి సాయికుమార్, నాయకులు నీలం శ్రీనివాస్, పెండ్లి నారాయణ, కొయ్యడ రవి, బొల్లపెల్లి శంకర్ గౌడ్, మధునయ్య, ఆకుల గట్టయ్య, తోట రాజ్ కుమార్, బొంతల ఓదెలు, ఎద్దు రాజయ్య, చొప్పరి శ్రీనివాస్, పొట్ల సతీష్లతో పాటు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయ రమణారావును కలిసిన నూతన ఏజీపి దూడం ఆంజనేయులు

**సూర్య-సుల్తానాబాద్**



సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు నూతనంగా అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియామకమైన సీనియర్ న్యాయవాది దూడం ఆంజనేయులు ఆదివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే విజయ రమణారావు కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, మాజీ జడ్పీటిసి మినుపాల స్వరూప ప్రకాశరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు వెగోళం అబ్బయ్య గౌడ్, మండల అధ్యక్షులు చిలుక సతీష్, కాంగ్రెస్ నాయకులు కుమార్ కిషోర్, అమిరిశెట్టి తిరుపతిలకు ఏజిపి ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.

## గీత కార్మికునికి తీవ్ర గాయాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన గర్రెపల్లి వెంకటేష్ అనే గీత కార్మికునికి తీవ్ర గాయాలయ్యాయి. గీత వృత్తిలో భాగంగా ఈత చెట్టు పైకి ఎక్కి ఈత కల్లు దించే సమయంలో తాను ఎక్కిన నిచ్చెన జారిపడటంతో అదుపుతప్పి క్రింద పడిపోయాడు. దీంతో అతని నడుముతో పాటు ఎడమ చెయ్యికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం పెద్దపల్లి ఆసుపత్రికి తరలించారు. కాగా వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న గర్రెపల్లి వెంకటేశంకు ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందించాలని గౌడ సంఘం అధ్యక్షుడు నగునూరి నరసయ్య గౌడ సంఘం నాయకులు వెంగలి రాజయ్య, పొన్నం వెంకన్న, గుండారం గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, తదితరులు ప్రభుత్వాన్ని కోరారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**సూర్య పెద్దపల్లి**



పెద్దపల్లి పట్టణంలోని పలు వార్డులలో అభివృద్ధి పనులకు ఆదివారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు శంకుస్థాపన చేశారు. పట్టణంలోని 19, 23వార్డులో టీ.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులు కోటి నలభై తొమ్మిదిన్నర లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కాంపౌండ్‌వాల్ నూతన నిర్మాణాలకు ఆదివారం స్థానిక కౌన్సిలర్లులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి పట్టణాన్ని సుందరికరణంగా తీర్చిందేందుకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తాడూరి పుష్పకళా శ్రీమాన్, నూగిళ్ల మల్లయ్య, సుభాష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప సురేందర్, కాంగ్రెస్ మహిళా నాయకురాలు నల్లాల అన్నమ్మ, సురేష్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రైతు భరోసా లేదని బిఆర్ఎస్ పార్టీ భారీ నిరసన

**సూర్య, ఓదెల**



బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాలతో ఓదెల మండలంలోని అంబేద్కర్ విగ్రహం ముందు బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా గంట రాములు మాట్లాడుతూ రైతులకు వర్షాకాలం ఇవ్వాల్సిన రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరుకు నిరసన తెలియజేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని, చేతగాని సీఎం రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గంట రాములు, రాజిరెడ్డి, కనిగిరి సతీష్, పోతుగంటి రాజు, బోడకుంట నరేష్,ఆరేళ్ల మొండయ్య, రౌతు జలపతి, పలకల నరసింహారెడ్డి, బండారి ఐలయ్య ,కొల్లూరు రాజేశం, వెంకటేష్, కనుకుంట్ల సాయిలు,మేకల వెంకటేష్ రావుల స్వామి,మద్దెల శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ వన్ పరీక్షను వాయిదా వేయాలి

### - జేఎన్టీయూ జేఏసీ కన్వీనర్ ఆకుల వివేక్ స్వామి పటేల్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



గ్రూప్ వన్ పరీక్షను వాయిదా వేయాలని జేఎన్టీయూ జేఏసీ కన్వీనర్ ఆకుల వివేక్ స్వామి పటేల్ డిమాండ్ చేశారు. కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో జేఎన్టీయూ జేఏసీ కన్వీనర్ ఆకుల వివేక్ స్వామి పటేల్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ జేఏసీ కన్వీనర్ ఆకుల వివేక్ స్వామి పటేల్ మాట్లాడుతూ గ్రూప్ వన్ పరీక్షను రెండు నెలలు అభ్యర్థుల కోసం రెండు నెలల వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. గ్రూప్ వన్ పరీక్ష వాయిదా వేయాలని గ్రూప్ వన్ అభ్యర్థులు నిన్న నిరసన కార్యక్రమం చేపడితే పోలీసులు వారిపై లాఠీ చార్జ్ చేయడం సిగ్గుచేటు అన్నారు. నిరుద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గ్రూప్ వన్ పరీక్షను వాయిదా వేయాలని వారు డిమాండ్ చేశారు.

# రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## - చిగురుమామిడిలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకుల ధర్నా

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలంలోని బస్టాండ్ అంబేడ్కర్ చౌరస్తాలో బీ ఆర్ ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా నాయకుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి రైతు భరోసా, రుణమాఫీ 2లక్షలు మాఫీ అబద్దాల పునాదుల మీద ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని, తక్షణమే రైతుల ఖాతాల్లో రైతు భరోసా, రుణమాఫీ 2లక్షలు వేయాలని డిమాండ్ చేస్తూ చిగురుమామిడి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు చేపట్టిన ఈ ధర్నా కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, వారి మంత్రుల బృందం పూటకో మాట మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు



చెప్పాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ ఓ మోసమని, రైతు భరోసా ఒక భోగస్ అని కాంగ్రెస్ పార్టీ గెలిస్తే రైతుబంధు బంద్ చేస్తారన్న మాజీ సీఎం కేసీఆర్ మాటలు నేడు నిజమయ్యాయని పేర్కొన్నారు. రైతుబంధు రాక, రుణమాఫీ కాక రైతన్నలు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నా చేస్తున్న బిఆర్ఎస్ నాయకులను పోలీసులు ధర్నా నుండి లేపారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, పార్టీ జనరల్ సెక్రటరీ మంకు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ పోతరవేణి శ్రీనివాస్ యాదవ్, పెనుకుల తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అనుమాండ్ల సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, సాంబారి కొమురయ్య, ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, నాగేల్లి రాజిరెడ్డి, మాజీ ఎంపిటిసి మెడబోయిన తిరుపతి, పెసరి రాజేశం, జక్కుల రవీందర్, కానుగంటి భూంరెడ్డి, దుడ్డేల లక్ష్మీనారాయణ, మక్బూల్ పాషా, బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు బోయిని మనోజ్ కుమార్, చెప్పాలా నారాయణరెడ్డి, చెప్పాలా శ్రీనివాస్, సందీప్ రెడ్డి, నరేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఆకవరం శివప్రసాద్, బోయిని రమేష్, బుర్ర తిరుపతి గౌడ్, గిట్ల తిరుపతి రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, యాళ్ల జనార్ధన్ రెడ్డి, ఎస్.కె సిరాజ్, తోడేటి శ్రీనివాస్, పిల్లి వేణు, శ్యామకూర సంపత్ రెడ్డి, కొమ్మెర భూపతి రెడ్డి, దుస్స గౌరీ శంకర్, కయ్యం సారంగం, తదితరులు పాల్గొన్నారు.

# సుడా చైర్మన్ పై బిఆర్ఎస్ నేతల అసత్య వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నేతలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన అబద్ధపు ప్రచారాన్ని ఖండిస్తూ నిజానిజాలను కరీంనగర్ ప్రజానీకం ముందు ఉంచాలని సంకల్పంతో, వాస్తవాలు మాట్లాడిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిపై బిఆర్ఎస్ పార్టీ చోటామోటా లీడర్లు ఎదురుదాడి చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. ఆదివారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ సెల్స్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, బానోతు శ్రవణ్ నాయక్ మాట్లాడుతూ గత ముప్పై సంవత్సరాలుగా ఒకే పార్టీలో కొనసాగుతూ, కాంగ్రెస్ జెండాతో విలువలతో కూడిన రాజకీయాలు చేస్తూ, ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించే సుడా చైర్మన్‌పై



ఊకదంపుడు ముచ్చట్లు మాట్లాడితే రాబోయే రోజుల్లో ప్రజలే బీఆర్ఎస్ ను పాత రేస్తారని మండిపడ్డారు. నాణ్యత లోపంతో సంవత్సరం క్రితం చేసిన పనులు, ఎక్కడికక్కడ చెడిపోతే దానికి కాంగ్రెస్ పార్టీ బాధ్యత అనడం బిఆర్ఎస్ నీతిమాలినతనానికి నిదర్శనం అని అభివర్ణించారు. తీగల వంతెన పిల్లర్లకు లైట్లు అమర్చడానికి ఆరున్నర కోట్లు వెచ్చించడం దారుణమని, సంవత్సర కాలంలో కేబుల్ పిల్లర్లపై అమర్చిన డైనమిక్ లైటింగ్ సిస్టం పనిచేయకుండా పోతే దానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా బాధ్యత వహిస్తుందని ప్రశ్నించారు. ఇందిరా చౌక్ సుందరీకరణకు మొదటగా ఒక కోటీ ముప్పై లక్షలు ఖర్చు చేసి, అవి సరిపోవని మళ్లీ ఒకకోటీ ఇరవై లక్షలకు అంచనాను పెంచడం వీళ్ళ కాసుల కక్కుర్తికి పరాకాష్ట అని మండిపడ్డారు. హౌసింగ్ బోర్డు కూడలిలో ఏర్పాటు చేసిన బొమ్మ బోటుకు, ఎనభై లక్షలు వెచ్చించడం చూస్తే వీళ్ళ అవినీతి దాహం ఏ విధంగా కొనసాగిందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉండి, ప్రజా శ్రేయస్సు కోసం పాటు పడే, నరేందర్ రెడ్డి పై అవాకులు చవాకులు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈసమావేశంలో కుర్ర పోచయ్య, వాడి వెంకట్ రెడ్డి, జీడి రమేష్, మెతుకు కాంతయ్య, షబానా మహమ్మద్, ముల్కల కవిత, జ్యోతి రెడ్డి, మహాలక్ష్మి, తిరుమల, హసీనా, కూడలి దామోదర్, పాంద్రాల లింగమూర్తి, జాఫర్, హనీఫ్, యోనా తదితరులు పాల్గొన్నారు.

## రైతుభరోసా ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ అధ్యక్షతన రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతుభరోసా ఎగగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి, నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్ రావు ,నగర బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ , మాజీ శాసన మండలి సభ్యులు నారదాసు లక్ష్మణరావు, మాజీ సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ , కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్వి అధ్యక్షులు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు పెండ్యాల శ్యామ్ సుందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కొత్తపల్లి మండల అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు డివిజన్ పార్టీ ఇన్చార్జిలు గ్రామ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతీయస్థాయిలో పథకాలు సాధించాలి

## - జాతీయ యోగ క్రీడాకారులకు ఆర్థిక సహాయం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జాతీయస్థాయి యోగాసన పోటీలలో పథకాలు సాధించాలని తెలంగాణ రాష్ట్ర యోగ అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో రాష్ట్ర జట్టుకు ఎంపికైన జిల్లా యోగా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 24 నుండి 28 వరకు హిమాచల్ ప్రదేశ్ లోని ఊనా లో జరుగు జాతీయ యోగాసన ఛాంపియన్షిప్ రాష్ట్ర జట్టుకు ప్రతినిత్యము వహిస్తున్న కరీంనగర్ జిల్లాకు చెందిన బాలబాలికలు అత్యంత ప్రతిభ కనబరిచి అనుకున్న లక్ష్యాన్ని చేదించాలని తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొంటున్న జిల్లా యోగా క్రీడాకారులకు జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ ఆర్థిక సహాయం అందించి వారిని అభినందించారు. జాతీయస్థాయిలో అత్యంత ప్రతిభ కనబర్చి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. 8-10 సంవత్సరాల విభాగంలో డి కృపా సూరజ్ 10-12 విభాగంలో బి సాకేత్ ఎన్ ఆదిత్య 12-14 విభాగంలో పి. దీపక్ టి హర్షిత్ బాలాజీ 14-16 విభాగంలో బి ఇందుప్రియ 16-18 విభాగంలో పి అభి కుమార్ జాతీయ పోటీలలో పాల్గొంటున్నారని జిల్లా యోగ అసోసియేషన్ కార్యదర్శి ఎన్. సిద్ధారెడ్డి తెలిపారు. రాష్ట్ర జట్టు కోచ్ గా ఎల్ కోటేశ్వరరావు జిల్లా నుండి పాల్గొంటున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, క్రీడా పాఠశాల యోగా కోచ్ వి కిష్టయ్య, ఆనంద్ కుమార్, కోటేశ్వరరావు, తిరుపతి తదితరులు పాల్గొని క్రీడా కారులను అభినందించారు.

# బలవంతపు వసూళ్లకు పాల్పడ్డ విలేకరులపై కేసు నమోదు

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలంలో రిపోర్టర్ అని చెప్పి స్క్రాప్ షాప్ యజమాని అయిన బోయిని కనకయ్య దగ్గరికి వచ్చి నేను రిపోర్టర్ అని చెప్పి అతని షాప్ వద్దకు వచ్చి లోడ్ అవుతున్న బండినీ ఆంజనేయులు విలేకరి అని చెప్పి ఫోటో తీసుకొని వెళ్ళిపోయాడు. 15 నిమిషాల తర్వాత మరొక వ్యక్తి షాప్ దగ్గరికి వచ్చి విలేకరిని రంగు శ్యామ్ తెలిపినాడు. నీ బండి ఫోటోలు తీసాడు కదా దాని మీద పేపర్ లో వేస్తం అని పై ఇరువురు రిపోర్టర్లు బోయిని కనకయ్య వద్ద 8 వేల రూపాయలు డిమాండ్ చేసినారు. నావద్ద అంత డబ్బులు లేవని 5000 మాత్రమే ఉన్నాయని చెప్పి 4500 నగదును మరో 500 రూపాయల నగదును ఫోన్ పే చేయించుకున్నారు. మరల ఈ మధ్యన కూడా మరో 2000 రూపాయలు డిమాండ్ చేసినారు తర్వాత ఇస్తానని చెప్పిన వినలేదు. పై ఇరువురిని అరెస్టు చేసి సిరిసిల్ల మెజిస్ట్రేట్ వద్దకు రిమాండ్ నిమిత్తం పంపించనైనదనీ తంగళ్ళపల్లి ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.

# సత్యసాయి అవతార ప్రకటన దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఆదివారం "భగవాన్ శ్రీ సత్యసాయి బాబా అవతార ప్రకటన దినోత్సవం" సందర్భంగా శ్రీ సత్యసాయి సేవా సమితి, జగిత్యాల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. "స్వచ్ఛత నుండి దివ్యత్వం" వరకు కార్యక్రమంలో భాగంగా స్థానిక శివ గాయత్రి అనాథ ఆశ్రమంలో "స్వచ్ఛత సేవలు(క్లీనింగ్ సేవ) "ప్రేమతరు" కార్యక్రమంలో భాగంగా సత్యసాయి భక్తులు మొక్కలు నాటారు. అక్కడ ఆశ్రయం పొందిన వారికి ఉదయం అల్పాహారం అందించి, ఆశ్రమానికి అత్యవసరమైన రైస్, ఇడ్లీ కుక్కర్లను అందించారు. పాల్గొన్న ప్రతి ఒక్కరిపై సాయి నాథుని యొక్క అఖండ అనుగ్రహ ఆశీస్సులు ఉండాలని భక్తులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బట్టు రాజేందర్, సభ్యులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత..... కేసు నమోదు

**సూర్య వీణవంక**

వీణవంక మండలం చల్లూరు గ్రామంలో విలేజ్ పెట్రోలింగ్ చేస్తుండగా చల్లూరు గ్రామ శివారులో పోలీసు వారికి ఎదురుగా ట్రాక్టర్ బి. నెం. టిఎస్ 02 యుసి 7151/7152 ఇసుకతో పోలీసులకు ఎదురైంది. దానిని ఆపి దాని డ్రైవర్, ఓనర్ ను ఇసుక రవాణా చేయుటకు ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో డ్రైవర్ తూర్పాటి అనిల్, ఓనర్ రామిడి సంపత్ రెడ్డి ఇసుక ట్రాక్టర్‌తో పాటు పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తిరుపతి తెలిపారు.

# ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ పనులను పరిశీలించిన మేయర్

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ పట్టణంలోని కాశ్మీర్ గడ్డ ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ (రైతుబజార్) నిర్మాణ పనులను నగర మేయర్ వై.సునీల్ రావు, స్థానిక 54వ డివిజన్ కార్పొరేటర్ ఇఫ్రా తహరీన్‌అతినా, కరీంనగర్ ఏంఐఏం పార్టీ జనరల్ సెక్రటరీ బర్కత్ అలీ, అధికారులతో కలిసి పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో 53 డివిజన్ కార్పొరేటర్ చంద్ర మౌళి, డిఈ అయూబ్ ఖాన్, ఏఈ గట్టు స్వామి, వర్క్ ఇన్స్పెక్టర్ ఖలీల్ డివిజన్ స్మార్ట్ సిటీ ఇంచార్జ్ నవీన్, నసీం ఖాన్, ముజ్జు, మౌజుత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్‌కు స్థానిక కార్పొరేటర్ శాలువాతో సన్మానం చేశారు.

# దేవస్థానం చైర్మన్‌కు సన్మానం

**సూర్య తిమ్మాపూర్**



మహాత్మానగర్‌లోని శ్రీ శ్రీ శ్రీ తాపాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ గా మరోసారి ఎన్నికైన ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మునిగంటి రాజేందర్, గూడ తిరుపతి, ఇనుకొండ అశోక్, అజయ్, సాన సాయిప్రసాద్, గూడ కృష్ణ, దురిశెట్టి ప్రశాంత్ అల్లాడి చంటి, కుంటమల్ల ప్రేమ్చంద్ పాల్గొన్నారు.

# జి. ఓ నెంబర్ 29ని రద్దు చేయాలి

## - ఆతికం రాజశేఖర్ గౌడ్ బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి

**సూర్య కొత్తపల్లి**



జి ఓ నెంబర్ 29ని రద్దు చేసి పాత పద్ధతిలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్ 1 అభ్యర్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా పరిష్కారం చూపి పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వంను కోరారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**సూర్య రాజన్న సిరిసిల్ల**

క్రీడలతో మానసిక ఉల్లాసం ఏర్పడు తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలో కాలేజ్ గ్రౌండ్ లో రాజన్న సిరిసిల్ల ప్రీమియం లీగ్ సీజన్ 2 టోర్న మెంట్ విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతి థిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పోటీల నిర్వహణ వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలతో స్నేహభావం పెరగడానికి ఉపయోగపడుతుందని అన్నారు. క్రీడలు అంటే ప్రత్యేక ఆసక్తితో తాను వాలీబాల్ పోటీలలో పాల్గొని మంచి బహుమతుల సైతం తాను సాధించానని ప్రభుత్వ విప్ గుర్తు




చేసుకున్నారు. యువత కబడ్డీ,కోకో, వాలీబాల్ మొదలగు అన్ని రకాల క్రీడల వైపు ఆసక్తి చూపించాలని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. యువత సన్మార్గంలో నడిచేందుకు గంజాయి రహిత రాష్ట్రంగా తయారు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. 2036 ఒలంపిక్స్ నాటికి తెలంగాణ నుంచి పతకాలు సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం క్రీడా జ్యోతి పాలసీ తయారు చేస్తుందని అన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అనంతరం క్రికెట్ పోటీల్లో విజయం సాధించిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుమల స్వరూపా తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, సీనియర్ నాయకులు గడ్డం నరసయ్య, వైద్య శివప్రసాద్,ఎల్లె లక్ష్మీనా రాయణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి కాజా పాల్గొన్నారు.

# దోచుకున్న బీఆర్ఎస్ నేతలే ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉంది

## - మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ



**సూర్య తంగళ్లపల్లి**

రైతు బంధు పేరిట గుట్టలు, పుట్టల పేరు మీద దోచుకుని ఇప్పుడు ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ కుమార్ అన్నారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు మాట్లాడుతూ అసలైన అర్హత కలిగిన రైతులకు రైతు బరోసా ఇవ్వకుండా తమ అనుచర గణానికి కోట్ల రూపాయల ను కట్టబెట్టింది కేసీఅర్, కేటీఆరే నని ఆరోపించారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్ది అర్హులైన రైతులకు రైతు బరోసా అందిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా పాలనను గాలికొదిలి ప్రజా వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. ఫామ్ హౌస్‌లు కట్టుకొని బిల్లులు ఇచ్చుడు తెలుసు కానీ గ్రామ అభివృద్ధికి పాల్పడిన సర్పంచులకు బిల్లులు ఎందుకివ్వరనీ ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు చేయరాని పనులు చేసి అడ్డగోలుగా హామీలు ఇచ్చి వాటిని అమలు చేయనిది మీరేనన్నారు. ప్రజల సంక్షేమమే పరమావధిగా ప్రజా పాలన అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై అవాకులు చెవాకులు పేలితే సహించేది లేదన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు పునరావృతం కాకుండా ఉండడానికి సమగ్ర దర్యాప్తు చేసి రైతు బరోసా ఇవ్వాలన్నది ప్రభుత్వ ఉద్దేశమన్నారు. వాళ్ళకు అండగా ఉండి, వాళ్ళని కాపాడడానికే ఇలాంటీ ధర్నాలకు కేటీఆర్ పిలుపిస్తున్నాడన్నారు. సర్పంచుల బిల్లులు రాకపోవడానికి గత ప్రభుత్వ తప్పిదాలే కారణమ న్నారు. స్వంత నియోజకవర్గానికి సంబంధించిన సర్పంచ్ లకు బిల్లులు ఇవ్వలేని పరిస్థితి తెచ్చింది కేటీఆరేనన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింహ గౌడ్, డైరెక్టర్లు పరుశురాములు, బాలు, పెద్దూరి తిరుపతి, సామల గణేష్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పొగాకు వాడకం నివారణపై సాంస్కృతిక కళా ప్రదర్శన



**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం ఆధ్వర్యంలో పొగాకు వాడకం నివారణపై ఆదివారం కళా ప్రదర్శన ప్రదర్శించారు. డ్రగ్స్,తంబాకు మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దని, పొగాకు వాడకం వల్ల జీవితాలు పాడు అవుతాయని ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట,మాట ద్వారా చక్కని తెలియపర్చారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి అందించాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతపై స్వచ్ఛదనం-పచ్చదనం, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పాటలతో చక్కగా వివరించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి టీం లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య,పూడూరు సంజీవ్, అంతర్పుల ఝాన్సీ, లావణ్య, కిన్నర శ్రీలత, అనుముల శిరీష గ్రామ ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ నిత్యాన్నదాన ట్రస్ట్‌కు విరాళం



**సూర్య వేములవాడ**

వేములవాడ వాస్తవ్యులు ఉప్పల రాజ్ కుమార్ స్నేహ దంపతులు ఆదివారం రాజన్నను దర్శనం చేసుకున్నారు. అనంతరం భక్తులకు ఉచిత అన్న ప్రసాదం కొరకు రాజన్న ఆలయ నిత్యాన్నదాన ట్రస్ట్ కు 31,116 చెక్కును విరాళంగా ఆలయ ఈవో కె వినోద్ రెడ్డికి అందజేశారు.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదు

## - పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్

**సూర్య వేములవాడ**



ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ పట్టణ పరిధిలో పలువురుకి మంజూరు అయిన 11 లక్షల 38 వేల 500 విలువగల 36 ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను స్థానిక నాయకులతో కలసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని వేస్తుందని. ఇందులో భాగంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల పెంచడం జరిగిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషితో ఆరోగ్యపరంగా అత్యవసర చికిత్స నిమిత్తం పలువురి కి ఎల్ ఓ సి లను అనారోగ్యంతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వేములవాడ పట్టణంతోపాటు నియోజకవర్గ అభివృద్ధి కేవలం ఆది శ్రీనివాస్ తోనే సాధ్యమని అన్నారు. అలాగే టిఆర్ఎస్ బిజెపి పార్టీ నాయకులు ఎమ్మెల్యే ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ పై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. మరోసారి ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని వారు అన్నారు.

# పేద ప్రజలకు అండగా సీఎంఆర్ఎఫ్

**సూర్య కోనరావుపేట**

పేద ప్రజలకు అండగా సీఎంఆర్ఎఫ్ అని కాంగ్రెస్ నాయకులు వీరబోయిన తిరుపతి యాదవ్ అన్నారు. కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన పెద్ది భానుచందర్‌కు 14,500 రూ.లు మెరుగు నర్సయ్య11,000 రూ.లు మంజూరు కాగా ఆదివారం లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉన్నదని ఆరు గ్యారంటీలు అమలుతో పేదలకు లబ్ధి చేరుకుంటుందని అన్నారు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బోలగం కమలాకర్, నాయకులు నూగురి గణేష్, మెరుగు చందు, వీరబోయిన రాజయ్య, చంద్రయ్య వెంకటేశం, శ్రీనివాస్, దేవరాజు, కనకయ్య, పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

# గౌడ్ అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్



**సూర్య ముస్తాబాద్**

గౌడ సంఘం మండల అధ్యక్షులు కదిరె పరశురామ్ గౌడ్ ఆధ్వర్యములో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులైన ఏళ్ళమ్మల లక్ష్మణ్ గౌడ్‌నీ, గౌడ సంఘం ఆధ్వర్యములో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమములో గోపా జిల్లా కోశాధికారి పదిరే బాల గౌడ్, ఉపాధ్యక్షులు జిల్లెల్ల శ్రీనివాస్ గౌడ్,అక్కపెల్లి లక్ష్మీపతి గౌడ్,పదిర రాజ్ గౌడ్, బాధవేణి అంజయ్య గౌడ్, ఈడుగురాలా సురేష్ గౌడ్ పాల్గొన్నారు.

# స్పెషల్ క్లాస్ పేరుతో విద్యార్థులను వేదిస్తున్న ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



**సూర్య వేములవాడ**

స్పెషల్ క్లాస్ పేరుతో విద్యార్థులను వేదిస్తున్న ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ నాయకుడు పోతు అనీల్ అన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ మాట్లాడుతు వేములవాడ పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులను స్పెషల్ క్లాస్ పేరుతో సాయంత్రం 7గంటల వరకు పాఠశాలలో ఉంచుతూ విద్యార్థులను మానసికంగా వేదిస్తున్నారని, వారి పాఠశాల పేరు కోసం విద్యార్థులను 7గంటల దాక చదివిపిస్తూ విద్యా వొత్తిడికి లోను చేస్తూ మానసికంగా వేదిస్తున్నారుని అన్నారు. సాయంత్రం 4.30గంటల తర్వాత విద్యార్థులు పాఠశాలలో ఉంటే ఆ పాఠశాల ముందు ధర్నాలకు దిగుతామని, మా దృష్టిలో వున్న ఒక ప్రైవేట్ పాఠశాలపై కలె క్టర్‌కు పిర్యాదు చేస్తామని తెలిపారు. విద్యార్థలకు, విద్యా మౌలిక సదుపా యల విషయంలో ప్రైవేట్ పాఠశాలు నిబంధనలు పాటించకపోతే ఆ పాఠశాల ముందు ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలొ తుమ్మల దిలీప్, పర్వేజ్, సందీప్, శివ, రఫీ, ఉమర్‌లు పాల్గొన్నారు.

# మూడో రోజుకు చేరిన తాజా మాజీ సర్పంచుల రిలే నిరాహార దీక్ష



**సూర్య సిరిసిల్ల టౌన్**

గ్రామ సర్పంచులుగా ఐదేళ్లపాటు ప్రభుత్వ ఆదేశాలతో పల్లెల్లో అభివృద్ధి పనులు చేశామని బిల్లులు చెల్లించకుండా జాప్యం చేయడం అన్యాయమని తాజా మాజీ సర్పంచ్ల ఫోరం ఆందోళ న వ్యక్తం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మూడవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష. ఈ దీక్షలో జిల్లా కమిటీ సభ్యులు,ఎల్లారెడ్డిపేట, గంభీరావు పేట,వీర్లపల్లి మండలం సర్పంచులు దీక్షలో కూర్చున్నారు. ఈ దీక్షకు బి.ఎస్.పి పార్టీ రాష్ట్ర నాయకులు ఎలాగందుల వెంకన్న,జిల్లా ఇంఛార్జి చాకలి రమేష్,జిల్లా అధ్యక్షులు వర్దవెల్లి స్వామి గౌడ్,జిల్లా పరిరక్షణ సమితి అధ్యక్షులు బుస్స వేణు,వికలాంగుల రాష్ట్ర అధ్యక్షులు వెంకటస్వామి, జనసేన ఫౌండేషన్ అధ్యక్షులు పడుగు అరుణ్, లీగల్ అడ్వైజర్ దుబ్బల శ్రీనివాస్ లు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాజా మాజీ సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వీరికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్,ప్రధాన కార్యదర్శి దుమ్మ అంజయ్య, కార్యదర్శిలు కోల నరసయ్య,పడిగల రవీందర్,గడ్ల సుమతి,చల్ల నారాయణ,గున్నాల లక్ష్మణ్, దోమకొండ ఎల్లం,రవి నాయక్ పాల్గొన్నారు.

### ప్రవచనాలతో ఆధ్యాత్మిక చింతన,

# సన్మార్గంలో నడవడానికి దోహదపడతాయి

### - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణంలో దువ్వ శ్రీనివాస్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బ్రహ్మ శ్రీ ఫణతుల మేఘరాజ్ శర్మ చే నిర్వహిస్తున్న శ్రీ మద్భాగవత సప్తాహ ప్రవచనములు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వేణు గోపాల స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు



నిర్వహించారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో లోక కళ్యాణం జరగాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. వేములవాడ పట్టణంలో శ్రీ మద్భాగవత సప్తాహ 7 రోజుల పాటు ప్రవచనములు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఆధ్యాత్మిక భావం పెంపొందించడంతోపాటు జీవితంలో సన్మార్గంలో నడవడానికి ప్రవచనాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడానికి మొదటి నుంచి ముందు వరుసలో ఉంటానని పేర్కొన్నారు. భారతదేశం ప్రపంచానికి ఆధ్యాత్మిక చింతనలో ఒక దిక్సూచిగా ఉందని అన్నారు.

# మందుబాబులకు అడ్డాగా పశు వైద్యశాల...!

### - వరండాలో బీరు, మద్యం సీసాలు దర్శనం - రెచ్చిపోతున్న మందుబాబులు

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలోని పశు వైద్యశాల మందుబాబులకు అడ్డాగా మారింది. చీకటి పడగానే మందుబాబులు రెచ్చిపోతున్నారు. గత కొంతకాలంగా పశు వైద్యశాలలో మందుబాబులు బీరు మద్యం, తాగుతూ అక్కడ సీసాలు ప్లేట్లు గ్లాసులు చిందర వందర చేస్తున్నారు. ఉదయం పశు వైద్యశాల సిబ్బంది వచ్చి చూసేసరికి ప్రతిరోజు ఖాళీ సీసాలు దర్శనమిస్తు న్నాయని ప్రతిరోజు ఇబ్బందిగా మారుతుందని వాపోతున్నారు. పోలీసులు దృష్టి సారించి రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహిం చాలని మందుబా బులను గుర్తించి వారిపై చర్యలు తీసుకో వాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# స్టేడియంలో అధ్వానమైన స్థితిలో క్రికెట్ నెట్, వాలీబాల్ కోర్టు

### -పెద్ద సార్లు జర స్పందించండి

**సూర్య, సెంటినరీ కాలనీ**

అర్జీ -3 డివిజన్ సెంటినరీ కాలనీ రాణి రుద్రమ దేవి స్టేడియం లో క్రికెట్ ప్రాక్టీసు చేసేందుకు నిర్మించిన కోర్టు అధ్వాన్నంగా మారింది. దీనికి తోడు వాలీబాల్ కోర్టు కూడా అద్వానంగా తయారయ్యింది. క్రికెట్ ప్రాక్టీసు కోసం వేసిన నెట్ ఒక పక్క నెట్ లో గతం లో వేసిన ఇనుప పైపు మధ్య లో విరగగా తొలగించ లేదు. దీంతో పాటు ఇందులో పిచ్చి మొక్కలు మొలిసాయి. క్రీడాకారులకు అనుకున్న రీతిలో ఈ నిర్మాణం చేయలేదనే ఆరోపణలు వెలువడుతున్నాయి. ఇక వాలీ బాల్ కోర్టు కు గేటు వేసిన పై నుండి గేటు ఎక్కి పలువురు క్రికెట్ ఆడుతున్నారు. గేటు పక్క నుండి దారి ఉంది. ఇందులో నుంచి మనుషులతో పాటు జంతువులు కూడా అటు ఇటు తిరుగుతున్నాయి. వర్షాకాలం వరద నీరు ఈ కోర్టులో నిలుస్తుంది.







క్రీడాకారులు అడిగారు! మేము ఏదో చేయించాం ! అన్న విధంగా ఈ కోర్టు లు ఉన్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ రెండు కోర్టు లపై జీ ఏం నరేంద్ర సుధాకర్ రావు దృష్టి సారించి, మరమ్మత్తులు చేయించాలని స్థానిక క్రీడాకారులు కోరుతున్నారు.

# పనికిరాని ప్రజాధనం

### - నిరుపయోగంగా సుందరగిరి వైకుంఠధామం - లక్షలు వెచ్చిచ్చారు లక్షణంగా వదిలేశారు

**సూర్య చిగురు మామిడి**

చిగురుమామిడి మండలములోని సుందరగిరి గ్రామంలో గత ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం, అధికారుల పట్టింపు లేని తనంతో లక్షలాది రూపాయలతో వెచ్చించి నిర్మించిన స్మశాన వాటిక నిరుపయోగంగా మారిందని నీళ్ల సౌకర్యం లేక బోరు వేసి పంపు సెట్ బిగించక బిల్లులు కాజేశారాణి ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో విని యోగంలో లేని స్మశాన వాటికకు రావాలంటేనే జంకుతున్న జనం. 2020 సంవత్సరంలో 11లక్షల 45వేల రూపాయలతో వైకుంఠ ధామా న్ని నిర్మించారు.మండలంలోని గ్రామాల్లో వైకుంఠ ధామలను నిర్మించినప్పటి నుండి నిరుప యోగంగా ఉంటున్నాయని, వాటిని వినియో గంలోకి వచ్చేలా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించడంలో విఫలమయ్యారని






మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాలను వైకుంఠధామంలో కాల్చకుండా కుంట కట్టల ప్రక్కన, చెరువు గట్టున,రహదారుల పక్కన కాలుస్తూ భయభ్రాంతులకు గురి చేస్తు న్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. వైకుంఠధామంలో ఎలాంటి సౌక ర్యాలు కల్పించకపోవడంతోనే శవాలను కాల్చడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు .లక్షలాది రూపాయలు వెచ్చించినప్పటికీ వైకుంఠధామములో నీటి సౌకర్యం లేకపోవడం ఇబ్బందిగా మారుతుందని పలువురు తెలిపారు. వైకుంఠధామం అడవిని తలపించేలా బయనా కరంగా ఉండటంతో అటు సైడ్ వెళ్లేందుకు ప్రజలు చంపుతున్నారు. అధికారులు సైతం కన్నెత్తి చూసిన పాపన పోవడం లేదు.దీంతో వైకుంఠధామం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని పలువురు వాపోతున్నారు. వైకుంఠధామం లోని బాత్రూంల తలుపులను సైతం ఎవరో దొంగలించారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు వైకుంఠధామన్ని సందర్శించి,వేపుగా పెరిగిన చెత్తాచెదారాని తొలగించి ప్రజలకు వినియోగంలోకి తీసుకు రావాలని గ్రామస్తులు అధికారులను కోరుతు న్నారు.మండలంలోని పలు గ్రామాల్లో సైతం వైకుంఠధామాలు నిరుపయోగంగా ఉన్నాయని, అధికారులు దృష్టి సారించి స్మశాన వాటిక వినియోగంలోకి తీసుకురావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# గిర్రవేని కుంటకు మరమ్మత్తులు

### - సూర్య కథనానికి స్పందన

**సూర్య కోనరావుపేట**

సూర్య ఎఫెక్ట్

కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో గిర్రవేని కుంట గండి పడి నీరంతా వృధాగా పోవడంతో ఇరిగేషన్ అధికారులు మరమ్మత్తులు చేశారు. ఈనెల 16న సూర్య దిన" గిర్రవేని కుంటకు గండి వృధాగా పోతున్న నీరు" అనే శీర్షికన వార్తా కథనం ప్రచురించగా స్పందించిన అధికారులు ఇసుక బస్తాలను వేసి గండిని పూడ్చారు.

### ఒకే దూరం.....

# వేర్వేరు టికెట్ ధరలు

**సూర్య, హుజురాబాద్**


తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
DEPOT:SIRCILLA
TN-B21297 19/10/24 15:31:46
HUZURABAD - HANAMKONDA
A:1 C:0
FARE :Rs 50.00
HELP LINE 040 69440000
(NOT TRANSFERABLE)

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
DEPOT:NIZAMABAD-1
TN-B47486 19/10/24 17:50:17
HANAMKONDA - HUZURABAD
A:1 C:0
FARE :Rs 60.00
(NOT TRANSFERABLE)

ఒకే దూరం.... ఒకటే సంస్థ... వేరువేరు డిపోలు.... వేరు వేరు టికెట్లు... ఇదేమిటా..? అని ఆశ్చర్యపోతున్నారా...? ఇది నిజం.... ఒకే దూరానికి... వేర్వేరు ధరలతో టికెట్లు వసూలు చేస్తున్న వైనం ఇది.. ఆర్టీసీ బస్సులో ప్రయాణించే ప్రయాణికులు వేర్వేరు టికెట్ ధరలు కండక్టర్లు ఇస్తుండడంతో అయోమయం లో పడుతున్నారు. హుజురాబాద్ నుంచి హన్మకొండకు ఎక్స్ ప్రెస్‌బస్‌లో 50 రూపాయల టికెట్ ఉండగా, హన్మకొండ నుంచి హుజురాబాద్ కు 60 రూపాయల టికెట్ కండక్టర్ ఇచ్చారు. ఇదేమిటని ఆ ప్రయాణికుడు కండక్టర్ ను ప్రశ్నించగా టికెట్ మెషీన్ లో ఇంకా మార్చలేదనే సమాధానం చెప్పారు. హన్మకొండ నయీంనగర్ లో బ్రిడ్జి పనులు ఉండడంతో చుట్టూ తిరగాల్సి వస్తుందని 50 రూపాయల టికెట్ ను 60 రూపాయలకు పెంచి సర్వీసులు నడిపారు. అప్పుడు తక్షణమే టికెట్ ధరలు అమలు చేశారు కానీ, పనులు పూర్తై, నయీంనగర్ రహదారిపై రాకపోకలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న, అన్ని సర్వీసులలో ధరలు ఎందుకు తగ్గించడం లేదని ప్రయాణికులు మండిపడుతున్నారు. అన్ని డిపో మేనేజర్లు వెంటనే స్పందించి టికెట్ రేట్లలో మార్పులు చేయాలని వారు కోరుతున్నారు.

# బావిలో పడి వృద్ధురాలు మృతి

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల కేంద్రంలో వ్యవసాయ బావిలో పడి వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసు కుంది. వివరాల్లోకి వెళితే ఇల్లందకుంటకు చెందిన కనుమల్ల భూమమ్మ (82) రెండు సంవత్సరాల క్రితం జారిపడగా కుడి తొంటి విరగగా ఆపరేషన్ చేయించ ుకోన్నదని అయితే తొంటి అతికినగాని నొప్పి అలాగే ఉండడం అట్టి తొంటి నొప్పి భరించలేక జీవితం పై విరక్తి చెంది చనిపోవాలని నిర్ణయంచుకొని రాత్రి సమయంలో ఇంట్లో నుండి వెళ్లి ఇల్లందకుంట గ్రామం పక్కన గల వ్యవసాయ బావిలో పడి చనిపోయినదని కనుమల్ల సరోజన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# అనారోగ్యంతో మహిళా ఉద్యోగిని ఆత్మహత్య

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన గువ్వల సంగీత గత 10 సంవత్సరాలుగా చొప్పదండిలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నది. గత 10 సంవత్సరాల క్రితం భర్త కొండయ్య మృతి చెందాడు. అప్పటి నుండి అత్తగారు ఇల్లైన ఇప్పలపల్లిలో తన కూతురితో ఉంటుంది. గత రెండు నెలలుగా తీవ్ర జ్వరంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న నయం కాక పోవడంతో ఆదివారం తెల్లవారుజమున ఇంటిలోని పై కప్పు కు చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి ఆకునూరు మధునమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు

## -టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య. - జిల్లాలో యూనియన్ సభ్యత్వ నమోదు ప్రారంభం

**సూర్య, జగిత్యాల ప్రతినిధి:**



జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామంటూ రాష్ట్రవ్యాప్తంగా ఒక జర్నలిస్టు యూనియన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా ఖండించింది. జర్నలిస్టులను మభ్యపెట్టి పక్కదారి పట్టించేందుకు ఆ యూనియన్ చేస్తున్న చర్యలను ఫెడరేషన్ నాయకులు వ్యతిరేకించారు. యూనియన్ చేస్తున్న అనధికారిక కార్యకలాపా లకు మీడియా అకాడమి ఛైర్మన్ మద్దతు ఇవ్వడాన్ని వారు తప్పుపట్టారు. ఆదివారం జగిత్యాలలో ఏర్పాటు చేసిన టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడు తూ,గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల స్థలాల దరఖాస్తుల పేరుతో జర్నలిస్టులను అయోమయానికి గురి చేస్తున్నారని, యూనియన్ పేరుతో దరఖాస్తులు తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న ఆలోచన, చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే సమాచార శాఖ ద్వార ప్రక్రియ చేపట్టాలని, లేదంటే అధికారులు,జర్నలిస్టు యూనియన్ల ప్రతినిధులు, సీనియర్ పాత్రికేయులతో కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. మీడియా అకాడమి చేయాల్సిన పనులను పక్కన పెట్టి అన్ని పనులు తానే చేస్తామనడం, అందుకు ముఖ్యమంత్రి, మంత్రులు జర్నలిస్టులకు సంబంధించిన అన్ని విషయాలు ఛైర్మన్ కు అప్పగించడం సరైంది కాదని అన్నారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో గానీ,మీడియా అకాడమీ నిర్వహణలో గానీ గత ప్రభుత్వంలో జరిగిన తప్పులే ఈ ప్రభుత్వంలో జరగకూడదని, అలా జరిగితే జర్నలిస్టుల ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుందని మామిడి సోమయ్య హెచ్చరించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో జర్నలిస్టులు తీసుకోవాలని,సొసైటీలలో లేని అర్హులైన జర్నలిస్టుల జాబితాను ప్రభుత్వం రూపొందించాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల విషయంలో ఒక యూనియన్ చేస్తున్న హడావిడి,తప్పుడు ప్రచారాలతో జర్నలిస్టులు ఆందోళ చెందవద్దని ఆయన కోరారు. గత తొమ్మిదిన్నరేండ్లు టీఆర్ఎస్,బీఆర్ ఎస్ చేసిన మోసాన్ని చవి చూసిన జర్నలిస్టులు ఇక ఎవరు మోసం చేసినా భరించే పరిస్థితిలో లేరని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని మామిడి సోమయ్య విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, గుడిగ రఘు, కార్యదర్శులు తన్నీరు శ్రీనివాస్, బిక్షపతి, కోశాధికారి ఆర్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యుడు ధ్యావర సంజీవరాజు, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు జయపాల్, కోశాధికారి శ్రీనివాస్ రావు, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడితాడు బాపురావు, యూనియన్ జిల్లా జర్నలిస్టులు ఆర్ శ్రీనివాస్, చింత గంగాధర్, వేముల కృష్ణ, మోహన్ రావు, కాంతారావు, లింగారెడ్డి, సత్యం, ఎం.గంగాధర్, మల్యాల సతీష్, ప్రసాద్, రమేష్, సంపత్, ఎం.అజయ్, బి.అజయ్, పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగాన్ని మోసం చేసిన కాంగ్రెస్ వెంటనే రైతు భరోసాను చెల్లించాలి

## - తోట ఆగయ్య

**సూర్య, సిరిసిల్ల టౌన్**




రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతుభరోసా ఎగగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఖండిస్తున్నామని బిఆర్ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య అన్నారు.ఆదివారం సిరిసిల్ల తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతుభరోసాను ఎగగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఖండిస్తున్నామని,రైతులకు ఎకరానికి 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రబి పంటకు రైతు భరోసాను అందించాలని డిమాండ్ చేశారు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్ తీరుని ఎండగట్టాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచన మేరకు జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.రబి పంటకు రైతు భరోసాను ఎగగొట్టడం ద్వారా రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేస్తున్నామని స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ప్రకటన చేయడం సిగ్గుచేటని అన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పినట్లే రైతు బంధుకు రాం రాం చెప్పేశారని,కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పచ్చిదగా చేస్తోందని అన్నారు.రైతు భరోసా విధి విధానాల పేరుతో రైతుబంధు పథకంను శాశ్వతంగా ఎగ్గొట్టే ప్రయత్నంలో భాగంగానే ఈ ఏడాది వర్షాకాలం పంటకు రైతు భరోసా ఎగ్గొట్టారని,సబ్ కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని అన్నారు.రైతు రుణమాఫీ,వరి ధాన్యానికి క్వింటాలుకు 500 అదనపు మద్దతు ధర,రైతు భరోసా,కౌలు రైతులకు ఆర్థిక సాయం లాంటి పథకాలకు ఎగనామము పెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ రైతులకు కావాల్సిన పథకాలను అడగకుండానే అందించారని తెలిపారు.రేవంత్ సర్కార్ తప్పుడు హామీలతో అధికారంలో వచ్చిందని,రైతులకు కొత్త పథకాలు ఇవ్వాల్సింది పోయి ఉన్న పథకాలను ఊడగొడుతున్నారని, అధికారంలోకి రావడానికి రైతన్నలకు ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ పనితీరుపై బిఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్ష పార్టీగా తెలంగాణ రైతాంగానికి, ప్రజలకు వెన్నంటే ఉంటుందని అన్నారు. రైతన్నలకు రైతు భరోసా అమలు పరిచేదాకా ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ను నిలదీస్తూనే ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కుంభాల మల్లారెడ్డి,కౌన్సిలర్ రాజిరెడ్డి,మ్యన రవి,మాట్ల మధు,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ రిటైర్‌మెంట్ కార్మిక సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**సూర్య, హుజురాబాద్**



ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను సంస్థ ఎండి వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పంజాల వెంకటయ్య అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్ గ్రౌండ్ లో రిటైర్ మెంట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు ఆర్. చారి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులకు రావాల్సిన ఈపీఎస్ 95 అయ్యర్ పింఛన్ డబ్బులు కట్టి ఆరు నెలలు కావస్తున్న ఇంత వరకు మంజూరు కాలేదని అన్నారు. పిఎఫ్ ఆఫీసులో అయ్యర్ పింఛన్ డిమాండ్ నోటీసులు కార్మికులకు ఇంత వరకు అందలేదని రిటైర్ మెంట్ కార్మికులు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. రిటైర్ మెంట్ అయిన కార్మికులకు 35 సంవత్సరాలు ఆర్టీసీ కి సేవ చేసి రిటైర్ మెంట్ అయిన కార్మికులకు బెనిఫిట్స్ ఇవ్వడం లేదని నెలలు గడుస్తున్నా కార్మికులు ఎదురు చూపులు తప్ప డబ్బులు రావడం లేదని కార్మికుల ఆందోళన చెందుతున్నారని ప్రకటన విడుదల చేశారు. రిటైర్ మెంట్ అయిన కార్మికులకు ఎలాంటి పింఛన్ లేదని, వారికి తెల్ల కార్డులు మంజూరు చేయాలని, ఆసరా పింఛన్ కూడా మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అయ్యర్ పింఛన్ కార్మికుల బతుకుదెరువు కోసం కనీసం 10,000 అన్న పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. హుజురాబాద్ పట్టణంలో డిపో ఉన్న రిటైర్ మెంట్ కార్మికులకు రిటైర్ మెంట్ భవనం నిర్మించుకోవడానికి జిల్లా కలెక్టర్ హుజురాబాద్ మున్సిపల్ స్థలం కేటాయించాలని, సమావేశం నిర్మించుకోవడానికి ఇబ్బంది పడుతున్నామని, అన్ని సంఘాలకు స్థలం కేటాయించినట్టు ఆర్టీసీ రిటైర్ మెంట్ కార్మికులకు కూడా స్థలం కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి టి. సంపత్ కుమార్, కోశాధికారి పండరి, కార్మిక సంఘం నాయకులు మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, గూడూరు మల్లారెడ్డి, ఇవిఆర్ నర్సయ్య, తదితర రిటైర్ మెంట్ కార్మికులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుల నిరసన

**సూర్య, వీణవంక**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే రైతు భరోసాను అమలు చేస్తానని చెప్పి అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ రాష్ట్ర మాజీ మంత్రి కేటిఆర్ పిలుపు మేరకు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపు మేరకు వీణవంక మండల బిఆర్ఎస్ నేతల ఆధ్వర్యంలో ఆదివారం రైతులు జమ్మికుంట - కరీంనగర్ వెళ్ళే ప్రధాన రహదారి పై బైఠాయించి నినాదాలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్ మాజీ సర్పంచులు నీల కుమార్, సత్యనారాయణ, నర్సయ్య, సారయ్య, మాజీ ఎంపిటిసి సమ్మిరెడ్డి, నేతలు మహేష్, యాసిన్, చైతన్య తో పాటు వంద మంది పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999 - 2000 బ్యాచ్ కి చెందిన పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆనాటి గురువులైన గంగాడి రాజిరెడ్డి, శ్యామ్ రావు, కేదారేశ్వర్ తో పాటు తదితరులను వివిధ హోదాల్లో పనిచేస్తున్న ఆనాటి విద్యార్థులను పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆనాటి స్మృతులను ఉపాధ్యాయులతో పెంచుకున్నారు. అంతేకాకుండా విద్యార్థిని, విద్యార్థులు ఆనాటి తరగతుల్లోని స్మృతులను గుర్తు చేసుకోని ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. 24 సంవత్సరాలకు ఒకే వేదిక లపై కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు, పూర్వ విద్యార్థులు మాజీ సర్పంచ్ నీల కుమార్, మాజీ వార్డు మెంబర్ గెల్లు కుమార్ తో పాటు సిఐ ఇంద్ర సేనా రెడ్డి, యాసీన్, సునీల్, ఖాజా, కళ్యాణం రాజు తో పాటు గూడెపు కోమల్ రెడ్డి, గిరవేన సమ్మయ్య, గాజుల సమ్మయ్య, పిట్టల సురేష్, బొంతల అమరేందర్, ఉయ్యాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## - సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 12 ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల స్థాయి అధికారులతో మరియు పాలకవర్గంతో ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని.రైతులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, జంగా వెంకటరమణారెడ్డి సింగిల్ విండో అధ్యక్షులు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**సూర్య, వెల్గటూర్**



ఈ ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా ఇవ్వలేమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చేసిన వాక్యాలకు నిరసన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో ఆదివారం బిఆర్ ఎస్ పార్టీ శ్రేణులు రోడ్డుపై బైటయించి ధర్నా చేపట్టారు.ఈ కార్యక్రమంలో చల్లూరి రాంచంద్రం గౌడ్, జూపాక కుమార్, పత్తిపాక వెంకటేష్, పెద్దూరి భరత్ కుమార్, రంగు తిరుపతి, బందెల రాజేష్, ఎర్రోళ్ల మహేష్, కనపర్తి సుధాకర్ రావు, ద్యావనపల్లి రాజయ్య, నాగుల రమేష్, అనుమాల తిరుపతి,బిడారి తిరుపతి, ఎండి అనిఫ్, కాలువ శిరీష, కుశనపల్లి రాజమణి, మొకెనపల్లి రాజమ్మ, కొప్పుల సురేష్,గాగిరెడ్డి రాజేశ్వరరెడ్డి, కుశనపల్లి రవి, సంకోజ్ తిరుమల్, ద్యావనపల్లి సుధాకర్, అల్లం శంకరయ్య, ఎర్రం పోచమల్లు, కోర్రి గంగయ్య, సురేందర్, మల్యాల అంజి, బచ్చల స్వామి, కోర్రి ఎల్లయ్య, కాంతయ్య, ద్యావనపల్లి రాజేశం, ఖ్యతం దేవదాస్ పాల్గొన్నారు.

# క్రీడ రంగానికి అధిక ప్రధాన్యత

## - ఉత్తర తెలంగాణ కేంద్రంగా భవిష్యత్తులో అతిపెద్ద స్టేడియం నిర్మాణానికి కృషి

## - అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రంలో క్రీడా రంగానికి .అధిక ప్రాధాన్యత ఇస్తానని కరీంనగర్ అదిలాబాద్ నిజాంబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా.వి.నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఓ సమావేశ మందిరంలో వ్యాయామ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా పీఈటీల నుండి పీడీలుగా పదోన్నతులు పొందిన జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే ఉత్తర తెలంగాణ కేంద్రంగా అతిపెద్ద స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని వ్యాయామ ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. చాలా చోట్ల ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా మైదానాలు ప్రహరీ గోడలు లేక అన్యాక్రాంత మవుతున్నాయని వాటన్నిటికీ ప్రహరీ గోడలు నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో జిల్లా క్రీడా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలకు ఎక్కువ మొత్తంలో సహాయ సహకారాలు అందించానని... క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత నిస్తూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న మెరికల్లాంటి క్రీడాకారులకు ప్రోత్సాహాలు అందజేస్తూ ఉత్తమ క్రీడాకారులను వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నానని అన్నారు. జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ



కనబరిచిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు చట్టసభల్లో పోరాడుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అంతర్పుల శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి ఎండి యూనిస్ పాష,స్కూల్ గేమ్స్ కార్యదర్శి వేణుగోపాల్,పేట టీఎస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కొమ్ము రోజు కృష్ణ,బాబు, శ్రీనివాస్, ఆర్. నరసయ్య తదితరులు ఉన్నారు.

# ఆర్థిక ఇబ్బందులతో నేతన్న ఆత్మహత్య

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులతో సిరిసిల్ల పట్టణానికి చెందిన మరో నేత కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పట్టణంలోని బీవై నగర్ లో నివాసం ఉంటున్న ఆడెపు సంపత్ అనే నేత కార్మికుడు ఆదివారం ఉదయం తాను అద్దెకున్న ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గత ఎనిమిది నెలలుగా చేసేందుకు పని లేక,ఆర్థిక ఇబ్బందులతో సతమతమై సంపత్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య ఆడెపు మాలతితో పాటు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**-నేత కార్మికుల ఆత్మహత్యలు గత ప్రభుత్వపు హత్యలే**

సిరిసిల్ల పట్టణంలో జరుగుతున్న నేత కార్మికుల ఆత్మహత్యలను గత ప్రభుత్వపు హత్యలేనని లాల్ బావుట చేనేత పవర్లూం కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంతం రవి ఆరోపించారు. ఆదివారం ఆత్మహత్య చేసుకున్న ఆడెపు సంపత్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా పంతం రవి మాట్లాడుతూ గత ప్రభుత్వపు పాపాలు,ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో సిరిసిల్ల పట్టణం నేత కార్మికుల ఆత్మహత్యలకు అడ్డాగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎనిమిది మాసాలుగా నేతన్నలకు ఉపాధి లేకుండా చేసిన పాలిస్టర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నేత కార్మికులకు ఉపాధి కల్పించే దిశగా ప్రయత్నాలు ప్రారంభించాలన్నారు. పంతం రవి వెంట ఆధ్య వేణు, కొంక విజయ్,రామస్వామి తదితరులు నేత కార్మిక కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు.

# రైతు బంధు కోసం బిఆర్ఎస్ రాస్తారోకో

**సూర్య జమ్మికుంట**



రైతుబంధు డబ్బులను జమ చేయా లని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జమ్మికుంట మండల కేంద్రంలో ధర్నా రాస్తా రోకో నిర్వహిం చారు ఈ ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా పోయినట్లే అని వ్యవసాయ శాఖ మంత్రి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు జమ్మికుంట సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ అధ్వర్యంలో స్థానిక గాంధీ చౌరస్తాలో బీఆరెఎస్ నాయకులు పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేపట్టారు. ఈ సంద ర్భంగా పొనగంటి సంపత్ మాట్లాడుతూ వానాకాలం రైతు భరోసాను ఎగ్గొట్టడం రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేయటమే అన్నారు. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం అని గత అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసింది అన్నారు. వానాకాలం పంట సీజన్ కు పూర్తిగా రైతుబ ంధును ఈ ప్రభుత్వం ఎగ్గొట్టేసిందన్నారు. లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందని, రేపు మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగిందన్నారు. ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులెత్తేస్తున్నట్లు ప్రకటించారన్నారు. మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. వెంటనే రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు. పూర్తి స్థాయిలో రుణమాఫీ కూడా జరుగలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ, ఎకరాకు రూ.15 000 రైతు భరోసా ఇచ్చేవరకు బిఆర్ఎస్ పార్టీ తరపున రైతులతో కలిసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, లింగారావు, టీఆరెస్ అర్బన్ అధ్యక్షుడు రాజ్ కుమార్, పలువురు కౌన్సిలర్లు నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి తోటి మిత్రుల చేయూత

**సూర్య కొత్తపల్లి**



2003 2004 సంవత్సరంలో పదవ తరగతి వరకు జడ్పీహెచ్ఎస్ చామనపల్లి పాఠశాలలో చదువుకున్న మిత్రులలో ఒకరైన కల్వ నవీన్ అకాల మరణం చెందడంతో వారికి ఆరు సంవత్సరాలు పాప ఉండడంతో పాప గురించి పాప చదువుకు లేదా ఇతర అవసరాలకు వినియోగించు కోవాలని తోటి మిత్రులు ఆ కుటుంబానికి చేయూతనివ్వాలని ఆలోచించి మిత్రులందరు కలిసి 50 వేల రూపాయలు జమ చేసి పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగింది. అట్టి డిపాజిట్ పత్రాన్ని వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఇందులో బాల్యమిత్రులు తాళ్ల పెల్లి ఎల్లా గౌడ్, తుమ్మ రాజ్ కుమార్ మ్యాకల వేణు మ్యాకల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఐద్వా తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

## - కోనేటి నాగమణి జిల్లా ప్రధాన కార్యదర్శి

**సూర్య కరీంనగర్ టౌన్**

ఖమ్మం జిల్లా కొత్తగూడెం లో ఈనెల 21, 22, 23 తేదీలలో జరుగు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని స్థానిక కోతిరాంపూర్ లోని ముకుంద లాల్ మిశ్రా భవన్ లో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి నాగమణి మాట్లాడుతూలి సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు అడుగడుగునా అన్యాయాలే జరుగుతున్నాయని, దేశంలో రాష్ట్రంలో మహిళలపై ఆగాయిత్యాలు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు నివారించ డానికి కఠినమైన చట్టాలు రావాలని, తక్షణమే శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని అన్నారు. కొత్తగూడెంలో జరుగు రాష్ట్ర మహాసభలలో గత మూడు సంవత్సరాల ఐద్వా ఉద్యమ కార్యక్రమా లను సమీక్షించుకొని భవిష్యత్తులో మహిళా సమస్యలపై పోరాడటానికి ఉద్యమకర్తవ్యాలను రూపొందిం చుకుంటామని, మహిళా సమస్యలపై రాజీ లేని పోరాటాలకు ఉద్యమ రూపకల్పన చేసే ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పొంద్రాళ్ల దేవేంద్ర, నగర అధ్యక్ష, కార్యదర్శులు సాలంకి శారద, చేని రోజారాణి, గాజుల హరిత, జేరిపోతుల రిచా, కన్నవేణి అరుణ, కల్లేపల్లి నందిని, దూలం స్వరూప, నక్క స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# దళారులను నమ్మి మోసపోవద్దు

## - మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ

**సూర్య గంభీరావుపేట**



రైతులు దళారులను నమ్మి మోస పోవద్దని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ అన్నారు. గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో ఆదివారం రోజున ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు పండించిన సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ తో పాటు పంటకు మద్దతు ధర కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని, తూకంలో ఎలాంటి అవకతవకలు జరిగిన కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్య క్షులు కొమిరి శెట్టి తిరుపతి రాజు రెడ్డి గౌరీ శంకర్ రమేష్ రెడ్డి భాస్కర్ నాయక్ బాల్రెడ్డి లచ్చయ్య రాజానర్సు పలువురు నాయకులు రైతులు పాల్గొన్నారు

# రైతు భరోసా వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

## - సీఎం దిష్టి బొమ్మ దగ్ధం

**సూర్య కోనరావుపేట**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా ఇవ్వకుండా రైతులను మోసం చేస్తుందని, కోనరావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఎం దిష్టిబొమ్మ వ్యక్తం చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య మాట్లా డుతూ.... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీలు ఇచ్చి ఏ ఒక్కటి సరిగ్గా నెరవేర్చకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందన్నారు. రైతులకు రెండు పంటలకు ఇవ్వాల్సిన రైతుభరోసా ఎకరాకు రూ.15 వేలు ఎగ్గొట్టి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. పెన్షన్ లను పెంచుతామని ,కల్యాణలక్ష్మి తులం బంగారం ,నిరుద్యోగ భృతి ఇస్తానని గద్దెనెక్కిన కాంగ్రెస్ ఇవ్వకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి,పాక్స్ చైర్మన్ లు బండ నర్సయ్య, రామ్మోహన్ రావు,మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్,ప్యాక్స్ వైస్ చైర్మన్లు భూంరెడ్డి, మహేష్ యాదవ్,ప్యాక్స్ డైరెక్టర్ సత్యనారాయణ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్ రావు, మాజీ ఎంపిటిసిలు బొడ్డు చంద్రయ్య, జవ్వాజి రవీందర్ గౌడ్ యాస రాజాం,సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి, ప్రతాపరెడ్డి, రమణ రెడ్డి, మందాల శ్రీనివాస్,శ్రీనివాస్ గౌడ్, కాశవేణి మహేష్ యాదవ్, మాసం సుమన్,శివతేజ రావు,మాదాసు భూమయ్య, ఎర్రోళ్ల శేఖర్,అన్ని గ్రామాల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ఐకెపి సెంటర్లు, పంట కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

## - బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలంలోని అన్ని గ్రామాల్లో ఐకెపి సెంటర్లను, పంట కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ డిమాండ్ చేశారు. ఆదివారం గన్నేరువరం మండల కేంద్రం లో ఇటీవల అకాల వర్షానికి తడిసిన పంటను ఆయన స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పంట చేతికొచ్చిందని , ప్రభుత్వం నేటికీ కొనుగోలు కేంద్రాలు, ఐకెపి సెంటర్లు ప్రారంభించకపోవడంతో రైతులు అయోమయ పరిస్థితిలో ఉన్నార న్నారు. అకాల వర్షాల వల్ల చేతికొచ్చిన పంటలను కాపాడుకోవడానికి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు గన్నేరు వరంలోని పలు ప్రాంతాల్లో పంట తడిసి ముద్దయిందని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పంట ఎలాంటి పరిస్థితుల్లో ఉన్న తాలూ ,తరుగు, తేమ లాంటి ఆంక్షలు కొర్రీలు విధించకుండా పూర్తిస్థాయిలో పంటలను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలన్నారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# కాంట్రాక్ట్ కార్మికులపై మొసలి కన్నీరు కారుస్తున్న పుట్ట మధు

**-గత పది సంవత్సరాలు గుర్తుకురాని కాంట్రాక్టు కార్మికుల మీద కపట ప్రేమ. -పది సంవత్సరాలుగా కనీస వేతనాలకు నోచుకోని కాంట్రాక్ట్ కార్మికులు.**
**-మొదటిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటలో భాగస్వామ్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే.**
**-మంథని నియోజక వర్గ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ కమాన్పూర్ మండలం అధ్యక్షులు వైనాల రాజు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల గురించి మంథని మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఓబీ కాంట్రాక్టు కార్మికుల మీద మొసలి కన్నీరు కారుస్తూ గత పదేండ్లు అధికారంలో ఉండి కార్మికుల సమస్యలు పట్టని మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు మాట్లాడిన తీరును బర్ల శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడలేని చరిత్ర ప్రైవేట్ కాంటాక్ట్ కార్మికులకు సింగరేణి కార్మికులకు సమానంగా పండుగ అడ్వాన్స్ ఇప్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు కే చెందుతు ందని అర్థం లేని ఆరోపణలు చేస్తే కార్మికుల చేతిలో మరోసారి బుద్ధి చెబుతారని అన్నారు. ఓబి కాంటాక్ట్ లో పనిచేసే కార్మికులకు తప్పకుండా న్యాయం చేసే బాధ్యత సింగరేణి ప్రభావిత ప్రాంత ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు తీసుకున్నారని



అన్నారు. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు మీ అనుచరులతో ఇదే సుషి క్యాంపు గాని, హెచ్చి క్యాంప్ గాని, ఎన్సిసి క్యాంప్ లో మీ అనుచరులు ప్రవేట్ ఓబి కాంట్రాక్టర్ కంపెనీలను బెదిరిస్తూ వసూలు చేసి నీకు ఇచ్చిన ముడుపుల సంగతి గుర్తు తెచ్చుకో అని అన్నారు. నీ ఇల్లు కట్టుకోవడంలో ఈ ఓబి కాంట్రాక్ట్ కంపెనీలు పాత్ర లేదా ఇటు రచ్చపల్లిలోని అనుచరుడు, ఇటు రామగిరి లో మీ అనుచరుడు ఓబి ప్రవేట్ కంపెనీల పై పడి వాళ్లను బెదిరిస్తూ డబ్బులు వసూలు చేసుకుంటూ ఉద్యోగాలు పెట్టించిన చరిత్ర మీది కాదా అని ప్రశ్నించారు. ఓబి కాంట్రాక్టు కంపెనీల మేనేజర్లను మీ ఇంటికి పిలుచుకొని సెటిల్మెంట్ చేసుకున్న చరిత్ర మీది కాదా అని, నిజాయితీగా ఈ ప్రాంత భూములు ఇండ్లు కోల్పోయిన భూ నిర్వాసితులకు అండగా నిలుస్తూ వారికి ఉద్యోగాలకు అవకాశాలు కల్పించిన ఘనత మంత్రి దుద్దిల్ల కుటుంబానికి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్య క్షులు బర్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట చంద్రయ్య, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి ముత ్యాల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శివ, ఎక్స్ ఎంపీపీ నీరజ తులసిరామ్ గౌడ్, సెంటినరి కాలనీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం, నాయకులు గాజుల శ్రీనివాస్, ఉడుత శంకర్, రామ్ నారాయణ, బొజ్జ సతీష్, శ్రీనివాస్, అవినాష్, కామెర నరేష్, అధిక సంఖ్యలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా కాంగ్రె స్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని కాల్వశ్రీరాంపూర్ బిఆర్ ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ అన్నారు. ఆదివారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ, పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పిలుపుమేరకు మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్ చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ మాట్లాడుతూ దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో మాత్రం విఫలమైందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వ స్పందించి రైతు భరోసా అందించాలని లేకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు నిరసన కార్యక్రమం వద్దకు చేరి భగ్నం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు పుప్పాల నాగార్జున రావు, కొల్లూరి రాజమల్లు, జెట్టి దేవన్న, కదురు సతీష్, తీగల నాగరాజు, నూనెటి కుమార్, ఆకుల వివేక్ స్వామి పటేల్, నిదానపురం దేవయ్య ,గోనే శ్యామ్, మాదాసి చందు, శిలారపు మల్లయ్య, గొడుగు మల్లయ్య, మూడెత్తుల శ్రీనివాస్,కూకట్ల నవీన్, దర్మల రవి, సువర్ణ బిట్టు, కుంట శ్రీకాంత్, తాత సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఉప కులాల ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**సూర్య వేములవాడ**



59 ఎస్సీ కులాల కులగణన ఆధారంగా ప్రస్తుత 2024 జనాభా లెక్కల ప్రకారమే ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ 57 కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేశం మోచి, రాష్ట్ర అధ్యక్షుడు నిరగొండ బుచ్చన్న గోసంగి పిలుపు మేరకు తేది ఈ నెల 21న సోమవారం హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద జరిగే “మహా నిరసన దీక్ష కార్యక్రమాన్నికి హెూలియదాసరి కులస్తులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని ఎస్సీ హెూలియదాసరి కుల సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పెండ్యాల నరేశ్ హెూలియదాసరి పిలుపునిచ్చారు. ఎస్సీ 59 కులాలను ఏబీసీడీల వర్గీకరణపై రాష్ట్ర హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ సారధ్యంలో కమీషన్ ను నియమిం చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞ తలు తెలిపారు. 2011 లెక్కల ప్రకారం కాకుండా కుల గణన తరువాత ప్రస్తుత జనాభా 2024 లెక్కల ఆధారంగానే ఎస్సీ వర్గీకరణ చేయాలని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో చేవెళ్ళ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఎస్సీ 57 ఉప కులాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎస్సీ కులధ్రువీకరణ పత్రాలు ఆర్డీవో ఆర్డీవో ద్వారా కాకుండా తహసీల్దార్ ఎమ్మా ర్వో ల ద్వారానే అందరికి ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ధర్నాకు అన్ని రాజకీయ పక్ష నాయకులు, ప్రజా సంఘాల నాయకులు హాజరువుతున్నారని కాబట్టి ( మోస్ట్ బ్యాక్ వర్డ్ షేడ్యూల్డు క్యాస్ట్) 57 కులాల ప్రజలు, ముఖ్యంగా హెూలియదాసరి కులస్తులు పెద్దఎత్తున అందరూ తరలి వచ్చి పాల్గొని విజవంతం చేయాలని అన్నారు.

## నవంబర్ 10న ప్రభుత్వ ఉద్యోగులకు ఆత్మీయ సన్మానం

**- ఎఈడబ్ల్యూఎస్ అధ్యక్షుడు శంకరయ్య.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వచ్చే నవంబర్ 10, ఆదివారం రోజున కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ సమావేశ మందిరంలో మండలంలోని వివిధ శాఖల ఉద్యోగులు,ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు లింగమల్ల శంకరయ్య తెలిపారు. ఆదివారం ఆయన కాల్వశ్రీరాం పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అనుబంధ శాఖల నాయకులతో కలిసి ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మీయ సన్మానానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, కాన్సిరాం,జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే,పెరియార్ రామస్వామి వంటి మహనీయుల ఆశయాల సాధన కోసం తన కుటుంబంతో కలిసి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే కాల్వశ్రీరాంపూర్లోని అంబేద్కర్ భవన్లో యువతకు మహనీయుల జీవిత చరిత్ర, వారి ఆశయాలు, ముందున్న సవాళు ్ళ, బహుజనులకు రాజ్యాధికారం అనే అంశాలపై శిక్షణనిస్తామన్నారు. అనంతరం పలువురికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లింగమల్ల శంకరయ్యతో పాటు సొసైటీ నాయకులు బచ్చలి రాజయ్య, ఈర్ల సమ్మయ్య, జూపాక ఉమామహేశ్వర్, దాసరి రామచందర్, పాల రాజేశం, ఈర్ల శంకర్, చందర్, రాజయ్య, లింగమూర్తి, రమేష్, ఎల్లయ్య పాల్గొన్నారు.

## కోనోకార్పస్ చెట్లు తొలగించాలి

**- సీపీఐ పార్టీ నాయకుడు కడారి రాములు**

**సూర్య వేములవాడ**



కోనోకార్పస్ చెట్లు తొలగించాలని సీపీఐ పార్టీ నాయకుడు కడారి రాములు అన్నారు. మొదటి బైపాస్ వద్ద సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో వేములవాడ నియోజకవర్గ ఇంచ ార్జి కడారి రాములు మాట్లాడుతూ వేములవాడ, సిరిసిల్లలో జిల్లా వ్యాప్తంగా కోనోకార్పస్ చెట్లను పూర్తి స్థాయిలో తొలగించాలని డిమాండ్ చేశారు. కోనోకార్పస్ వల్ల ప్రజాలకు శ్వాసకోస సంబంధ వ్యాధులు,అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ప్రపంచ వ్యాప్తంగా అన్నిదేశాలు నిషేదించినప్పటికి గత ప్రభుత్వంలో కేసీఆర్ పుణ్యమా అని ప్రజాహానికరమైన చెట్లను హరితహారం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా నాటారని,బడా కార్పొరేట్ హాస్పిటళ్లు వారి బందువులై అయి ,చెట్ల వలన ప్రజలు అనారోగ్యం పాలైతే వారినుండి డబ్బులు దండుకోవడానికా అని అన్నారు. భూమి సారాన్ని,భూమిలోపాల కేబుల్ వ్యవస్థలను,నీటి ఊటలను ధ్వంసం చేసే కోనోకార్పస్ చెట్లను వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకొని జిల్లా వ్యాప్తంగా కోనోకార్పస్ చెట్లను తొలగించాలని కోరారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లో పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవతో రాష్ట్ర వ్యాప్తంగా తొలగించిన విషయాన్ని ప్రస్తావించారు. ఇకనైనా అధికా రులు, ప్రభుత్వ పెద్దలు కోనోకార్పస్ చెట్ల తొలగింపు విషయమై ప్రత్యేక చొరవ తీసుకొని పోర్తిగా తొలగించి ప్రజల ప్రాణాలను,వాతావరణం విసతుల్యం కాకుండా చూడాలని కడారి రాములు సీపీఐ పార్టీ ద్వారా డిమాండ్ చేశారు.లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమామాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరేపు క్రాంతి, గాజుల పోశెట్టి,డప్పు, శ్రీను,కోరేపు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేతపై బిఆర్ఎస్ శ్రేణుల నిరసన..

**- ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన.**

**సూర్య గంభీరావుపేట**



ఖరీఫ్ సీజన్ కు రైతుబంధు వేయలేమని చెప్పిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలకు నిరసనగా,కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఎగవేతపై మండల కేంద్రంలో సెస్ డైరెక్టర్ నారాయణరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్ నాయకులు ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఇచ్చేదాకా ఊరుకునేది లేదని అన్నారు. వానాకాలం రైతు భరోసాను ఎగ్గొట్టడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేసినట్టేనని ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేసిందని దుయ్యబట్టారు. స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటన చేయడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు వెంకట్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గంధ్యాడపు రాజు నాయకులు కోమ్మిరి శెట్టి లక్ష్మణ్ దయాకర్ రావు గోగు లింగం యాదవ్,ఏడబోయిన రాజు ఎగదండి స్వామి అల్లేసత్యం గొర్రె కిషోర్ కిషన్ రావు నాగారపు దేవేందర్ బండ రమేష్ నారాయణ రాములు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధుకు రాం రాం చెప్పిన కాంగ్రెస్ కు పుట్టగతులుండవు

**- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి**

**సూర్య, ఇల్లంతకుంట**



రైతు బంధుకు రాం రాం చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంకు పుట్టగతులుడవని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుభరోసా ద్వారా ఎకరాకు ?15000 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు అధికారంలోకి వచ్చాక రైతులకు బ్రతుకుల్లో మట్టికొట్టి భరోసా లేకుండా చేస్తుందని, గత పదేళ్ల కాలంలో కేసీఆర్ రైతులకు ఎకరాకు ?10000 పెట్టుబడి సాయం రెండు పంటలకు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన రైతుభరోసా డబ్బులు ఇవ్వడం కుదరదని రాష్ట్ర వ్యసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతుభరోసా ద్వారా ఎకరాకు ఏడాదికి?15000 ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు ఇచ్చిన హామీని ఎందుకు అమలు చేయడం లేదని దుయ్యబట్టారు .ఎద్దు ఏడ్చిన ఎవుసం నిలువదని, రైతు ఏడ్చిన చోట రాజ్యం నిలవదన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఖరీఫ్ సీజన్ కు కూడా రైతుభరోసా ద్వారా రైతులకు డబ్బులు చెల్లించాలని, లేని పక్షంలో ఆందోలనలు మరింత ఉధృతం చేస్తామన్నారు.

## మృతురాలి కుటుంబానికి బీఆరెస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణానికి చెందిన రిటైర్డ్ వీడీఓ “కోత్వాల్ రామలు” ఇటీవల మరణించగా,వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట వెంగళ శ్రీకాంత్ గౌడ్, పోతు అనిల్,మహేష్, పర్వేజ్, దిలీప్ ఉన్నారు.

## ఇచ్చిన హామీనీ నిలబెట్టుకోకపోతే రైతుల పక్షాన మరో ఉద్యమం

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజన్న**

**సూర్య తంగళ్లపల్లి**



రైతులకు రైతు బరోసా ఇవ్వకపోతే మరో ఉద్యమానికి శ్రీకారం చుడత ామని, రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోకపోతే ఉద్యమం చేపడతామని బిఆర్ఎస్ నాయకులు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు బరోసా ఇవ్వాలంటూ ఆదివారం మండల బీఆర్ఎస్ అద్యక్షుడు రాజన్న ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బైటాయించి నిరసన తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ రైతులకు ఎన్నో హామీలిచ్చిం దన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ మాటపైనా నిలబడలేక పోతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్న రుణమాఫీ విషయంలో వేలాది మంది రైతులకు మొండిచేయి చూపించిందన్నారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా వానకాలం సీజన్ రైతు భరోసాపై చేతులెత్తేసిందనీ మండిపడ్డారు. అన్ని రకాల పంటలకు బోనస్ ఇస్తామని రేవంత్ రెడ్డి వాగ్దానం చేసి..ఇప్పుడు సన్న బియ్యం మాత్రమే ఇస్తున్నాడని ఇది ఆయన మోసానికి మరో ఉదాహరణ' అని ఆరోపించారు. రైతు బంధు, రుణమాఫీ, పింఛన్లు, మహాలక్ష్మి పథకం సహా కీలకమైన సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.